## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మనవార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:23 | volume: 1, Issue: 23 | బుధవారం 20 అగష్టు 2025 పేజీలు : 8 వెల : 3.00


## ఉక్రెయిన్ భద్రతకు పుతిన్ అంగీకారం



ఉక్రెయిన్ యుద్ధం ముగిసే అవకాశం కనిపిస్తోంది. శాంతి ఒప్పందానికి మార్గం అవుతుంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తొలిసారిగా ఓ కీలక అంగీకారానికి వచ్చినట్టు తెలిసింది.వైట్‌హౌస్‌లో సోమవారం జరిగిన సమావేశంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీతో పాటు యూరోపియన్ దేశాధినేతలు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ, పుతిన్ ఉక్రెయిన్‌కు భద్రతా హామీలు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు, అని చెప్పారు. ఇది శాంతికి ఒక గొప్ప ముందడుగు అని ఆయన అభివర్ణించారు. ఈ ఒప్పందంలో యూరోపియన్ దేశాల పాత్ర చాలా ముఖ్యమైందని ట్రంప్ వివరించారు. భద్రత విషయంలో ఎక్కువ బాధ్యత యూరప్ తీసుకుంటుందని చెప్పారు. మేము సహాయం చేస్తాం. కానీ ప్రధాన భాధ్యత వాళ్లదే, అన్నారు.ఈ భద్రతా ఒప్పందం ద్వారా ఉక్రెయిన్‌పై ఇక దాడులే జరగవని ట్రంప్ నమ్మకం వ్యక్తం చేశారు. జెలెన్‌స్కీ కూడా ఈ విషయంపై ఆశాభావం వ్యక్తం చేశారు. తమ దేశానికి శక్తివంతమైన రక్షణ అవసరమని, అమెరికా మద్దతు కీలకమని చెప్పారు.శాంతి ఒప్పందంలో భాగంగా ప్రస్తుత సరిహద్దులను పరిగణలోకి తీసుకుంటూ భూభాగాల మార్పులపై చర్చ జరుగుతుందని ట్రంప్ సూచించారు. అయితే, ఇది ఇంకా ప్రారంభ దశలోనే ఉందని తెలుస్తోంది. ట్రంప్ మాట్లాడుతూ, అవసరమైతే తాను పుతిన్, జెలెన్‌స్కీలతో కలిసి త్రైపాక్షిక సమావేశానికి సిద్ధమని ప్రకటించారు. ఇది శాంతి ప్రక్రియలో మరో కీలక అడుగు కావచ్చు.గత సమావేశంతో పోలిస్తే, ఈసారి వైట్‌హౌస్ వాతావరణం ఎంతో స్నేహపూర్వకంగా కనిపించింది. మునుపు మిలిటరీ దుస్తుల్లో కనిపించిన జెలెన్‌స్కీ, ఈసారి ఫార్మల్ సూట్‌లో వచ్చారు. ఈ స్టైల్ మార్పుపై ట్రంప్ కూడా సరదాగా స్పందించారు.ఈ భేటీలో నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, ఫిన్లాండ్ నేతలు పాల్గొన్నారు.

## మూత్ర విసర్జన చేస్తూ
## మృత్యు ఒడిలోకి



సూర్యాపేట : వర్షాకాలంలో ఎక్కడంటే అక్కడ మూత్ర విసర్జన చేస్తున్నారా..? అయితే బీ కేర్‌ఫుల్. అజాగ్రత్తగా ఉన్నారంటే ప్రాణాలకే ప్రమాదం. ఎందుకంటే.. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద మూత్ర విసర్జన చేయడం ప్రమాదకరం. విద్యుత్ సరఫరా జరిగే ఏరియాల్లో మూత్ర విసర్జన చేయడమంటే ప్రాణాల మీదికి కొని తెచ్చుకున్నట్టే. ఇలా చేయడం వల్ల విద్యుత్ షాక్ తగిలే ప్రమాదం ఉంది. దీనికి ఉదాహరణే సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఇవాళ చోటు చేసుకున్న ఘటన. వివరాల్లోకి వెళ్తే.. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఉన్న వాణిజ్య భవన్ పక్కనే ఓ ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. అయితే ఆ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఓ వ్యక్తి మూత్ర విసర్జన చేస్తుండగా.. విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. అప్రమత్తమైన స్థానికులు అక్కడికి చేరుకోగా, అప్పటికే అతను ప్రాణాలు విడిచాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని, మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతుడిని పట్టణానికి చెందిన దంతాల చక్రాధర్ (50) గా గుర్తించారు.

## సీపీ రాధాకృష్ణన్ ను కలిసిన ప్రధాని మోదీ



మహారాష్ట్ర గవర్నర్‌గా ఉన్న సీపీ రాధాకృష్ణన్, న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. ఈ సమావేశం అనంతరం ప్రధాని సోషల్ మీడియా వేదికగా స్పందించారు.సీపీ రాధాకృష్ణన్ గారిని కలిశాను. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో ఆయన అనుభవం దేశానికి ఉపయోగపడుతుంది. అదే అంకితభావంతో కొనసాగుతారని నమ్మకముంది, అని మోదీ పేర్కొన్నారు.రాధాకృష్ణన్ కూడా ఈ భేటీపై స్పందిస్తూ, ప్రధాని మోదీని కలవడం గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ఎన్డీఏ అభ్యర్థిగా రాధాకృష్ణన్ ఎంపికను స్వాగతించారు.ఇది మంచి నిర్ణయం. జేడీయూ పూర్తి మద్దతు ఇస్తుంది, అంటూ నితీశ్ కుమార్ స్పష్టం చేశారు.జేడీయూకు లోక్‌సభలో 12, రాజ్యసభలో 4 స్థానాలు ఉన్నాయి.


మిగితా 7లో...


## అవసరం మేరకు యూరియాను తక్షణం సరఫరా చేయండి

- యూరియా సరఫరా చేయకపోవడంతో తలెత్తుతున్న సమస్యలు...
- మంత్రి జేపీ నడ్డాకి వినతిపత్రం...



తెలంగాణ రైతాంగానికి అవసరం మేరకు యూరియాను తక్షణం సరఫరా చేయాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కేటాయించిన మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా చేయకపోవడంతో తలెత్తుతున్న సమస్యలను పార్లమెంట్ సభ్యులు కేంద్ర మంత్రులకు వివరించిన విషయాన్ని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో తెలంగాణ రాష్ట్రానికి 8.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించినప్పటికీ, ఇప్పటివరకు 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేయడం వల్ల ఇబ్బందులు రైతాంగానికి తలెత్తాయని పేర్కొన్నారు. ఈ విషయంలో పార్లమెంట్ సభ్యులు కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాకి, సమర్పించిన వినతిపత్రంలో పేర్కొన్నారు. యూరియా సరఫరా విషయంలో ముఖ్యమంత్రి స్వయంగా కేంద్ర మంత్రి కి వివరించడమే కాకుండా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలు దఫాలుగా లేఖలు రాసిన విషయాన్ని ప్రస్తావించారు. రాష్ట్ర అవసరాల మేరకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రం వివక్ష చూపుతోందని అన్నారు. రైతుల సమస్యలపై పార్లమెంట్ వేదికగా ఎంపీలు ఆందోళన సాగిస్తున్నప్పటికీ కోటా మేరకు యూరియా విడుదల చేయకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆక్షేపించారు. అవసరమైన మేరకు తక్షణం యూరియా సరఫరా చేయాలని ముఖ్యమంత్రి కోరారు.

## హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావు పిటిషన్లు



కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను రద్దు చేయాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్లు హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్నాయి. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణార్హత లేదని, ఆ కమిషన్ సమర్పించిన నివేదికను కొట్టివేయాలని వారు కోరారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తమ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. కేసీఆర్, హరీశ్ రావు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని వారు ఆరోపించారు. కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదికకు ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని, అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను స్వీకరిస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు.

## ముంబైలో భారీ వర్షాలు, వరదలు
## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



ముంబై నగరాన్ని భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి, దీంతో సాధారణ జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. ఎక్కడ చూసినా రోడ్లన్నీ వరద నీటితో నిండిపోయాయి. దీనితో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి, పలు చోట్ల రాకపోకలు నిలిచిపోయాయి. ఇది నగరంలో సాధారణ కార్యకలాపాలను తీవ్రంగా ప్రభావితం చేసింది. ముంబైతో పాటు మహారాష్ట్రలోని రాయగఢ్, రత్నగిరి, సతారా, కొల్హాపూర్, పుణే వంటి అనేక జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. దీని అర్థం ఈ ప్రాంతాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అధికారులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప బయటకు రావద్దని హెచ్చరించారు. భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ముంబై సహా ప్రభావిత జిల్లాల్లోని అధికారులు పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు. ఈ నిర్ణయం విద్యార్థులు, తల్లిదండ్రులకు కొంత ఉపశమనం కలిగించింది. ఈ సెలవుల కారణంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు సురక్షితంగా ఇళ్లలోనే ఉండగలుగుతారు. పరిస్థితి సాధారణ స్థాయికి వచ్చేవరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## రాష్ట్రవ్యాప్తంగా
## దంచికొడుతున్న వానలు



తెలంగాణ రాష్ట్రంలో పలు జిల్లాల్లో భారీ వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తమైంది. వాగులు, వంకలు పొంగి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఇళ్లల్లోకి వరద నీరు వచ్చి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పంట పొలాలు నీట మునగడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. నిజామాబాద్ జిల్లా సాలుర వద్ద మంజీర నది ఉధృతంగా ప్రవహిస్తోంది. నిజాం సాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో మంజీరాలో వరద ప్రవాహం మరింత పెరిగింది. రెంజల్ మండలం కందకుర్తి వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్ అధికారులు సూచించారు. నందిపేట్ మండలంలోని ఉమ్మెడలోని ఉమామహేశ్వర ఆలయం నీట మునిగింది.శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్‌లోకి భారీగా నీరు చేరడంతో ఉమ్మెడ బ్రిడ్జి వద్ద గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది. బెంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో మరో రెండు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

## ప్రభుత్వ విద్యార్థులు ఆంగ్లంలో పట్టు సాధించేలా
## ఉపాధ్యాయులు కృషి చేయాలి



కరీంనగర్: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులపై ఆంగ్లం బోధించే ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇంగ్లీషులో పట్టు సాధించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ పాఠశాలల్లో ఇంగ్లీష్ బోధనలో తీసుకుంటున్న ప్రత్యేక చర్యల గురించి సమావేశం ఏర్పాటు చేశారు. వివిధ పాఠశాలల ఆంగ్ల ఉపాధ్యాయులు విద్యార్థులు ఇంగ్లీషులో రాణించేందుకు తీసుకుంటున్న చర్యలను వేదికపై వివరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులు ఆంగ్లంలో రాణించేందుకు వివిధ కార్యక్రమాలను అమలు చేయాలని అన్నారు. స్పెల్ బి, హ్యాండ్ రైటింగ్, బుక్ రివ్యూ, సందేశాత్మక సినిమా రివ్యూ రాయించడం వంటివి అమలు చేయాలని తెలిపారు. బుధవారం బోధనలో ఇంగ్లీష్ సబ్జెక్టుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అన్ని పాఠశాలల్లో లిటరల్లీ ల్యాంటన్ లాంగ్వేజ్ క్లబ్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తద్వారా విద్యార్థులు ఇంగ్లీష్, హిందీ, తెలుగు తదితర లాంగ్వేజీలలో పట్టు సాధిస్తారని తెలిపారు. ఇంగ్లీష్ విద్య విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతగానో ఉపకరిస్తుందని, అందువల్ల ప్రతి ఒక్కరు ఇంగ్లీషులో రాణించేలా చూడాలని అన్నారు. తల్లిదండ్రుల సమావేశంలోనూ విద్యార్థులు నేర్చుకున్న ఇంగ్లీష్ అంశాలను విద్యార్థుల ద్వారానే తెలియజేయాలని సూచించారు. పిల్లలతో ప్రతిరోజు ఒక పేజీ రాయించడం, రెండు పేజీలు చదివించడం చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు

## ఐ జే యు కార్యవర్గానికి ఘనసన్మానం చేసిన పర్శ హన్మాండ్లు



**గంభీరావుపేట. ఆగస్టు 19 మన వార్త ప్రతినిధి..**
తెలంగాణ సాకారం లో జర్నలిస్ట్ ల పాత్ర కీలకం విలేకరుల కష్ట సుఖాలలో పాలుపంచుకుంటా విలేకరులను ఉపయోగించుకొని వదిలేయడం శోచనీయం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు విలేకరుల కష్ట సుఖాలలో పాలు పంచుకుంటానని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు, తేదీ 19-08-2025 మంగళ వారం రోజున బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనం గా ఎన్నికైన గంభీరావుపేట మండల ఐ జే యు అధ్యక్షుడు అబ్దుల్ రహీమ్ ను ఉపాధ్యక్షుడు బొంగు మల్లేశ్ యాదవ్,ప్రధాన కార్యదర్శి సంతోష్ చారి కోశాధికారి నరేష్ చారి లతో పాటు బ్రహ్మచారి,అర్జున్ రెడ్డి,అంజయ్య పెరియార్ రామస్వామి ,శంకర్,రమేష్,గణేష్,నారాయణ ,షబ్బీర్ మిట్టపల్లి,బాలరాజ్,భరత్ ,దేవదాస్ లతో కూడిన కార్యవర్గాన్ని పర్శ హన్మాండ్లు పూలమాలలు శాల్వల లతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులుగా ఉన్న విలేకరులను ప్రభుత్వాలు,పాలకులు ఉపయోగించుకొని వదిలేస్తున్నారని ఇది మంచి పరిణామం కాదని పర్ష హన్మాండ్లు అన్నారు,తెలంగాణ ఉద్యమ ఉద్ధృతి లో తెలంగాణ రాష్ట్రం సాకారం లో జర్నలిస్టుల పాత్ర అగ్రగామి అని పర్ష హన్మాండ్లు కొనియాడారు,యాజమాన్యం నుండి విలేకరుల వేతనాలు నామమాత్రమని యాడ్స్ టార్గెట్స్ మాత్రం ఎక్కువన్నారు,వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు,ఇండ్లు , హెల్త్ కార్డులు, మంజూరు చేయాలని పర్శ హన్మాండ్లు డిమాండ్ చేసారు,ప్రభుత్వమే విలేకరులకు ఇన్సూరెన్సు చేయాలన్నారు,విలేకరుల సమస్యలు తెలిసిన వ్యక్తి గా సీఎం రేవంత్ రెడ్డి వారికి అండగా ఉండాలని కోరారు,విలేకరుల మధ్య వ్యక్తిగత,సిద్ధాంత పరమైన విభేదాలు ఉన్న సమస్యల పై హక్కుల కోసం ఒక్కటి కావాలని పర్ష హన్మాండ్లు పిలుపునిచ్చారు,కార్యవర్గాన్ని సన్మానించిన పర్శ హన్మాండ్లు కు అబ్దుల్ రహీం,బొంగు మల్లేశం యాదవులు ధన్యవాదాలు తెలిపారు,ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం నాయకులు భట్టు ప్రవీణ్,అక్కపల్లి బాలయ్య,రాజ శేఖర్,కాశీరాం,మల్లయ్య పాల్గొన్నారు.

## బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల.. రద్దీ బోనంతో బారులుదీరిన భక్తులు



**వేములవాడ ఆగస్టు 19 (మన వార్త ప్రతినిధి)**
వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయం పవిత్రమైన శ్రావణమాసం ముగుస్తుండటంతో మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. ఆనవాయితీ ప్రకారం సోమవారం తమ ఇష్టదైవమైన శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు మంగళవారం బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు తెల్లవారుజామునే భక్తిశ్రద్ధలతో నైవేద్యం వండి బోనం తయారుచేసి ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకున్నారు. బద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భారీ సంఖ్యలో జనం తరలి రావడంతో క్యూ లైన్లు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి సుమారు ఒక గంటకు పైగా సమయం పట్టింది.భక్తుల రద్దీ.. బోనంతో బారులుదీరిన భక్తులువేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయం పవిత్రమైన శ్రావణమాసం ముగుస్తుండటంతో మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. ఆనవాయితీ ప్రకారం సోమవారం తమ ఇష్టదైవమైన శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు మంగళవారం బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు తెల్లవారుజామునే భక్తిశ్రద్ధలతో నైవేద్యం వండి బోనం తయారుచేసి ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకున్నారు. బద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భారీ సంఖ్యలో జనం తరలి రావడంతో క్యూ లైన్లు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి సుమారు ఒక గంటకు పైగా సమయం పట్టింది.

## కెసిఆర్ సతీమణి శోభమ్మకు రాజన్న చిత్రపటం అందజేసిన చల్మెడ




**వేములవాడ ఆగష్టు 19 ( మన వార్త ప్రతినిధి )**
తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ సతీమణి శోభమ్మ, వారి మనువడు హిమాన్షులతో కలిసి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి అర్చకులు ఘనంగా స్వాగతం పలికి స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం వారికి రాజన్న చిత్రపటాన్ని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అందజేశారు. వారి వెంట మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, పట్టణ మాజీ కౌన్సిలర్లు, పట్టణ, మండల సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు...




**జమ్మికుంట, ఆగస్టు 19( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మండల ఫోటోగ్రాఫర్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చిన్నింటి నాగేంద్ర ఆధ్వర్యంలో మంగళవారం 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మికుంట మండల కేంద్రంలో ఫోటో,వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం( బొమ్మల గుడిలో ) అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రీ సత్య సాయి మానసిక వికలాంగుల పాఠశాలలో కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల ఫోటో , వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చిన్నింటి నాగేంద్ర మాట్లాడుతూ కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా చూపించేది,నేటి జ్ఞాపకాలను రేపటి తరానికి పదిలంగా చూపించేది ఫోటో మరియు వీడియో అని అన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల అధ్యక్షులు చిన్నింటి నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి బిట్ల తిరుపతి,సభ్యులు శ్రీధర్,పవన్,విజయగిరి రాంబాబు,రత్నకుమార్,శివ,కొక్కుల శ్రీరాములు,పంజాల గణేష్,అవినాష్, కోటగిరి కుమార్,కుమార్,రోహిత్,పొనగంటి విజయ్,విగ్నేష్,రాజు,వరంగంటి శ్రీనివాస్, పొనగంటి రాజు,దొడ్డే అంజి,రాజనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ ఫోటోగ్రాఫర్లను సన్మానించిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు



**వేములవాడ ఆగష్టు 19 ( మన వార్తా ప్రతినిధి )**
ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవము సందర్భంగా వేములవాడ పట్టణానికి చెందిన పలువురు సీనియర్ ఫోటో గ్రాఫర్లను మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ మరపురాని తీపిగుర్తులుగా మిగిలే చిహ్నాలనే ఎన్నో వ్యయ, ప్రయాసలకు ఓర్చుకుని చిత్రాలుగా అందించి మాచిన్నతనం నుండి ఫోటోగ్రఫీ వృత్తిలో జీవిస్తున్న వీరు ఎన్నో మధురమైన అనుభూతులను అందించే విధంగా ఫోటోలు తీసి అందించారని ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా వేములవాడ పట్టణ ఫోటోగ్రాఫర్లు మ్యాన వెంగయ్య, మ్యాన దేవయ్య, బాబుజానీ, చల్లా లక్ష్మణ్, నారకట్ల మధు, మరియు మ్యాన భూమయ్య గార్లను సన్మానించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు డాక్టర్. బెజ్జంకి రవీందర్ మాట్లాడుతూ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా పట్టణంలోని ఫోటోగ్రాఫర్లను గుర్తించి ట్రస్ట్ ద్వారా సన్మానించడం ఎంతో ఆనందంగాఉందనీ, నాటి ఫోటోగ్రఫీ విలువలు నేడు లేవని ఆరోజుల్లో ఫోటోగ్రాఫరును ఒక కుటుంబ సభ్యునిగా గుర్తించేవారని, ఇప్పుడున్న టెక్నాలజీ అందుబాటులో ఉన్న అధునాతన సాంకేతిక మొబైల్ ఫోనులతో ఫోటోలు దిగుతూ ఉన్నారని, దాంతో ఫోటో గ్రాఫర్ల జీవన విధానం కష్టతరంగా మారిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, డాక్టర్. బెజ్జంకి రవీందర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, ప్రతాప నటరాజు, తోట రాజు, పొలాస రాజేందర్, గొండ ప్రసాద్, పసుల శ్రీధర్, సగ్గు రాహుల్ మరియు సీనియర్ ఫోటో గ్రాఫర్లు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి...



**-డాక్టర్ అంకం సుధాకర్....**

**జమ్మికుంట, ఆగస్టు 19( మన వార్త ప్రతినిధి):** వర్షాకాలంలో పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యమని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హుజూరాబాద్,జమ్మికుంట ఐ ఎం ఏ అధ్యక్షులు పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అంకం సుధాకర్ తెలిపారు.వర్షాకాలంలో వాతావరణా%శీ% పూర్తిగా చల్లబడడంతో పాటు చుట్టూ ఆకుపచ్చదనం పెరిగి కళ్ళకు మనసుకు ఆహ్లాదం కలుగుతుంది. కాని పసిపిల్లలు ఉన్న కుటుంబాలకు ఇప్పుడే క్లిష్ట సమయం మొదలవుతుందని చెప్పారు. వర్షాల వల్ల వాతావరణంలో తేమ పెరగడం వర్షపు నీటి ప్రవాహంతో కొట్టుకు వచ్చే చెత్తచెదారం లోతట్టు ప్రాంతాలలో నిలిచే వర్షపు నీరు వ్యాధులకు కారణమై వైరస్ లు, బ్యాక్టీరియాల పెరుగుదల వ్యాప్తికి కారణమవుతాయి. వర్షాకాలంలో వాతావరణ ఉష్ణోగ్రత ఒక్కో రోజు ఒక్కో విధంగా ఉండే అవకాశాలు ఎక్కువ ఉంటాయని తెలిపారు. వర్షం కురిసిన రోజు గాలిలో తేమ అధికంగా ఉండి చల్లగా ఉంటుంది. వర్షం పడని రోజు పొడిగా వెచ్చగా ఉంటుంది. ఈ అస్థిర వాతావరణం పసి పిల్లలకు ఇబ్బంది కలిగిస్తుందని తెలిపారు. ఈ కాలంలో వచ్చే సాధారణ వ్యాధులను నివారించడానికి పరిశుభ్రత పాటించడం, దోమల నివారణ మందులు వాడటం సురక్షితమైన త్రాగునీరు తీసుకోవడం వంటి జాగ్రత్తలు పాటిస్తూ, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.వర్షాకాలంలో వచ్చే సాధారణ వ్యాధులు.దోమల ద్వారా వచ్చే వ్యాధులు దోమల సంతతి పెరగటానికి వర్షాకాలం చాలా అనుకూలం రావడంతో వాటిద్వారా డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి వ్యాధులు వర్షాకాలంలోనే విజృంభిస్తాయి.నీటి ద్వారా వచ్చే వ్యాధులు.కలుషితమైన నీటి ద్వారా కలరా, టైఫాయిడ్, కామెర్లు వంటి వ్యాధులు వ్యాపిస్తాయి.శ్వాసకోశ వ్యాధులు. వాతావరణంలో మార్పుల వలన జలుబు, ఫ్లూ ,న్యూమోనియా వంటి శ్వాసకోశ వ్యాధులు వర్షాకాలంలో ఎక్కువగా వస్తాయి. పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు.సురక్షితమైన త్రాగునీరు.ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి, పిల్లలు తరచుగా సబ్బు మరియు నీటితో చేతులు కడుక్కోవాలి, కాచి వడబోసిన లేదా ఫిల్టర్ చేసిన మంచినీటిని మాత్రమే ఇవ్వాలి, వంటకు వాడే నీరు కూడా కలుషితం కానిది శుభ్రమైన నీళ్లు ఉండేటట్లు చూసుకోవాలి. దోమల నివారణ. ఇంటిలోని కూలర్లల్లో, పూల కుండీలలో,ఇతరత్రా వాటిలో నీటిని నిలువ లేకుండా చూసుకోవాలి, ఇంట్లో దోమతెరలు వాడాలి దోమలు రాకుండా నివారించడానికి దోమల నివారణ మందులు వాడాలి. శుభ్రమైన ఆహారం. పరిశుభ్రమైన ప్రదేశంలో తయారుచేసిన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి, నిలువ ఉంచిన ఆహారాన్ని తీసుకోకూడదు. బయట నుంచి కొనితెచ్చిన పల్లరసాలు,తిను బండారాలు పిల్లలకు ఇవ్వకూడదు.పిల్లలకు ఏదైనా అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్ ను సంప్రదించి చికిత్స అందించి వైద్యుడిని సలహాలు పాటించాలి.వర్షాకాలంలో పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం ద్వారా వారి ఆరోగ్యంగా ఉంచవచ్చని సూచించారు.

## గంభీరావుపేట డిగ్రీ కళాశాలలో మేధో సంపత్తి హక్కులపై అవగాహన కార్యక్రమం



**గంభీరావుపేట ఆగస్టు 19 మన వార్త ప్రతినిధి..**
గంభీరావుపేటప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో మేధో సంపత్తి హక్కులు ( ఐ పి ఆర)పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయలక్ష్మి అధ్యక్షత వహించగా, శ్రవణ్ కన్వీనర్గా, వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, అధ్యాపకులు అంజనేయులు, వాణి, ధర్మపురి, ఆది విష్ణు, మనోహర్ మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ప్రధాన అతిథి శంకర్ రావు ముంజం డిజిటల్ యుగంలో ఐపిఆర్ మరియు పేటెంట్లు ఆవిష్కరణలు, సవాళ్లు మరియు వ్యూహాత్మక మార్గాలుఅనే అంశంపై ముఖ్య ప్రసంగం చేశారు. మేధో సంపత్తి హక్కులు ఆవిష్కరణలను, సృజనాత్మక ఆలోచనలను రక్షించడంలో ఉన్న ప్రాముఖ్యతను ఆయన వివరించారు.అతను పేటెంట్లు, కాపీరైట్స్, ట్రేడ్మార్కులు, జియోగ్రాఫికల్ ఇండికేషన్లు, ఇండస్ట్రియల్ డిజైన్లు వంటి వివిధ రకాల మేధో సంపత్తి హక్కుల గురించి అవగాహన కల్పించారు. ఆవిష్కరణలు మరియు పరిశోధన దేశ అభివృద్ధికి పునాదులు అని గుర్తుచేశారు.పేటెంట్లు మరియు ఐ పి ఆర్కోసం దరఖాస్తు చేసే విధానం, అలాగే ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఇండియా పోర్టల్, డబ్ల్యూ ఐ పి ఓ వంటి అధికారిక వెబ్సైట్లలో ఐ పి ఆర్ని ఎలా తనిఖీ చేయాలో వివరించారు.డిజిటల్ యుగంలో మేధో సంపత్తి దోపిడీ, కాపీచేసుకోవడం, పైరసీ వంటి సవాళ్లను ఎదుర్కోవడానికి రక్షణ అవసరాన్ని ఆయన ప్రత్యేకంగా హైలైట్ చేశారు. భారతదేశం ఆవిష్కరణ వ్యవస్థను బలోపేతం చేసుకోవడానికి వ్యూహాత్మక మార్గాలను కూడా సూచించారు.ప్రశ్నల సమాధానాల కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పేటెంట్ ఫైలింగ్, ఆవిష్కరణల ఆధారిత వ్యాపార అవకాశాలపై ప్రశ్నలు అడిగి ప్రయోజనం పొందారు.ఈ కార్యక్రమం విజయవంతంగా ముగియగా, విద్యార్థులు మరియు అధ్యాపకుల్లో పరిశోధన, ఆవిష్కరణ మరియు మేధో సంపత్తి రక్షణపై ఆసక్తి పెంచింది.

## పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి



**గంభీరావుపేట. ఆగస్టు 19 మన వార్త ప్రతినిధి..**
బి ఆర్ ఎస్ విరాష్ట్ర నేత కంచర్ల రవి గౌడ్ డిమాండ్రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు రావలసిన పెండింగ్ స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం గంభీరావుపేట్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రెస్ మీట్లో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఆనాడు పిసిసి అధ్యక్షుడిగా ఉన్న నేటి సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తే పెండింగ్లో ఉన్న అన్ని స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. అయితే ఇప్పుడు విద్యార్థులను పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ కరోనా సమయంలో కూడా విద్యార్థులకు స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేశారని గుర్తు చేశారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థులతో చెలగాటం ఆడుతోంది" అని విమర్శించారు.అలాగే గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనల్లో విద్యార్థులు ఆసుపత్రులు పాలవ్వడం, కొంతమంది విద్యార్థులు మృతి చెందడం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. విద్యాశాఖ ముఖ్యమంత్రిదగ్గరే ఉన్నా ఒకరోజు కూడా విద్యా శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించలేదని ఆరోపించారు. ఢిల్లీకి వెళ్లడమే తప్ప, రాష్ట్ర విద్యా సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమయ్యారని కంచర్ల రవి గౌడ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాప గారి వివంత గౌడ్ హర్షవర్ధన్ గౌడ్ అక్షయ్ నారాయణ గౌడ్ సతీష్ ధనుష్ శ్రీకాంత్ విష్ణు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళ క్లినిక్ సేవలను మహిళలు వినియోగించుకోవాలి



**-డి ఎం హెచ్ ఓ ఏ.అప్పయ్య...**

**హనుమకొండ ఆగస్టు19(మనవార్త ప్రతినిధి):**మహిళలు ఆరోగ్య మహిళ క్లినిక్ లో లభించే సేవలను వినియోగించుకోవాలని హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ ఎ.అప్పయ్య సూచించారు. మంగళవారం ఉదయం ఆయన గోపాలపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం రోజున నిర్వహించే ఆరోగ్య మహిళా క్లినిక్ ను సందర్శించారు.ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన మహిళలను వారు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు.మహిళలకు సంబంధించిన వివిధ ఆరోగ్య సమస్యల గురించి వారికి అవగాహన కలిగించారు.ఎప్పుడు కూడా ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వైద్యాధికారులను సంప్రదించాలన్నారు.ఈ సందర్భంగా ఇక్కడ నుండి ఎవరినైనా రెఫర్ చేసినప్పుడు తగిన ఫాలోఅప్ సేవలు అందించాలన్నారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఫార్మసీ,ల్యాబ్,వ్యాక్సిన్ భద్రపరిచే విభాగమును,రికార్డులను పరిశీలించారు.ల్యాబ్ టెక్నీషియన్ ను సి బి పి మిషన్ గురించి అడగగా దానిని పరకాలకు పంపించడం జరిగిందని తెలుపగా ఇక్కడ నిర్వహించే పరీక్షలు కాకుండా టీ హబ్కు పంపించేటువంటి నమూనాల రిపోర్టులను పేషెంట్లకు అందే విధంగా చూడాలన్నారు.పిహెచ్సి పరిధిలో జ్వర సర్వే, డ్రైడే,పాఠశాలల్లో అలాగే గ్రామాల్లో నిర్వహించే మెడికల్ క్యాంపు వివరాలను వైద్యాధికారిని అడిగి తెలుసుకుని సూచనలు చేయడం జరిగింది. వైద్యాధికారులు,క్షేత్రస్థాయి సిబ్బంది అందుబాటులో ఉంటూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ విజయేందర్ రెడ్డి,మంగళవారం వీరనారాయణపురంలో డాక్టర్ సాహితీ వైద్య సిబ్బంది క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

## యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు...



**-యూరియా రైతులకు అందివ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది దుబ్బాక ఎమ్మెల్యే కేటీఆర్...**

**చేగుంట ఆగష్టు 19 (మన వార్త ప్రతినిధి)** గత ప్రభుత్వ హాయంలో రైతులకు ఎలాంటి ఎరువుల కొరత లేదని యూరియా కోసం రైతులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ప్రతి గ్రామానికి నాలుగు నుండి ఐదు లారీల యూరియాను అందించడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు యూరియా అందించడంలో పూర్తి అభిఫలమైందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు, చేగుంట మండల కేంద్రంలో మంగళవారం యూరియా కోసం రైతులు బారులు తీరారు, యూరియా చేగుంట మండల కేంద్రానికి వస్తుందన్న సమాచారం తెలుసుకున్న రైతులు మహిళలు పురుషులతోపాటు వృద్ధులు సైతం వరుసలో నిలబడ్డారు, తక్షణమే అధికారులు స్పందించి రైతులకు సరిపడా యూరియా అందివాలంటూ ఆందోళన చేపట్టారు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి రైతులకు మద్దతుగా రైతులతో కలిసి మండల కేంద్రంలోని మకరాజుపేట రోడ్డులో ఆందోళన చేపట్టారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో రైతులకు ఎలాంటి ఎరువుల కొరతలేదని, రైతులకు యూరియా సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి విఫలమైందని, రైతు ఏడ్చిన రాజ్యం చరిత్రలో బాగుపడ్డది లేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు, ఉదయం నాలుగు గంటల నుండి రైతులు యూరియా కోసం వరుసలు నిలబడితే ఒక్క రైతుకు ఒక యూరియా బ్యాగు ఇవ్వడం ఏమిటని 12 ఎకరాలు వ్యవసాయం చేస్తున్న రైతుకు ఒక యూరియా బస్తా సరిపోతాద అని ఆయన ప్రశ్నించారు, ప్రజా ప్రభుత్వమని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసింది ఏమీ లేదని రైతు భరోసా రైతు బీమా కూడా రైతులకు ఇవ్వడం లేదని ఎరువుల కొరత ఎందుకు ఏర్పడుతుందో తెలవడం లేదని ఆయన వాపోయారు, వెయ్యి మంది రైతులు వరుసలో ఉంటే 300 యూరియా సంచులు రావడం ఏ రైతుకు యూరియా అందుతుందో తెలవని పరిస్థితిలో రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు సరిపడా యూరియా అందివ్వకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతానని ఆయన హెచ్చరించారు, కాంగ్రెస్ బిజెపి ఎంపీలు ఉన్న రైతులకు ఎరువుల కొరత తప్పడం లేదని ఇందిరమ్మ రాజ్యం అంటేనే రైతులకు ఇబ్బంది కలిగించడమా అని ఆయన అన్నారు, నాలుగైదు రోజులలో రైతులకు యూరియా అందివ్వకపోతే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఎంపీల ఇండ్ల ముట్టడికి కూడా వెనకాడేది లేదని ఆయన అన్నారు,

## బిజెపి వైఖరి మార్చుకోవాలని కాంగ్రెస్ డిమాండ్




**గంభీరావుపేట. ఆగస్టు 19 మన వార్త ప్రతినిధి..** మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో మండల అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు,గత 11 సంవత్సరాల నుంచి ఈ దేశాన్ని పాలిస్తున్నది బిజెపి ప్రభుత్వం మరి 2024లో మరొకసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ని బద్నాం చెయ్యాలనే అక్కసుతోటి మరి తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన బడ్జెట్ విషయంలో అదేవిధంగా రైల్వే లైన్లలో మరి ముఖ్యంగా తెలంగాణ రైతుల పట్ల అణుచితి ధోరణి ప్రదర్శిస్తూ మరి తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి అందించాల్సినటువంటి ఎరువులు యూరియా ఏదైతే ఉందో దాన్ని తెలంగాణ రాష్ట్రానికి అద్దించకుండా ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతను సృష్టించడానికి ఈరోజు బిజెపి ప్రభుత్వం పూనుకుంది గత నెల రోజుల నుంచి తెలంగాణ రాష్ట్రంలో వరుణుడు కరుణించి రైతు సోదరులందరు కూడా తమ వరి పొలాలలో నాట్లు వేసుకుంటూ సుఖసంతోషాలతో ఉన్నారన్నారు ఇ సందర్భంలో కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ముందస్తుగానే రైతు భరోసాలను ఎకరానికి 6000 చొప్పున కల్పించడం జరిగిందన్నారు,కాబట్టి వెంటనే వారు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర పదవిలో ఉన్నటువంటి మన స్థానిక ఎంపీ బండి సంజయ్ గారు వెంటనే రైతులకు తెలంగాణ రైతులకు క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చేయాల్సిందిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డిమాండ్ చేస్తున్నామన్నారు, లేని పక్షంలో కచ్చితంగా మిమ్మల్ని ఇక్కడికక్కడ అడ్డుకుంటామని అన్నారు, ముఖ్యంగా బండి సంజయ్ మీరు తెలంగాణ రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి మీరు ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు కాబట్టి ఇక్కడ రైతులపై ప్రేమ ఉంటే మీరు కచ్చితంగా ఈ రైతుల ఇబ్బందులు తొలగించాల్సిన బాధ్యత మీపై ఉందని గుర్తు చేశారు, మరి రాష్ట్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా రైతులకు యూరియా అందుబాటులో ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నప్పటికీ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం ఇయ్యాల్సిన మాట ఇవ్వకపోవడం ఆలోచన కొద్దీ ఈ బీజేపీ ప్రభుత్వం మొండివైఖరి వ్యవహరిస్తుంది కాబట్టి మరి ఈ విధంగానే మా తెలంగాణ రాష్ట్ర ప్రజల పట్ల మా రైతుల పట్ల సవితి ప్రేమను ప్రదర్శిస్తే ఖచ్చితంగా మిమ్మల్ని పార్లమెంట్ సాక్షిగా నిలదీస్తామని తెలియజేసుకుంటూ మరి తక్షణమే మీరిద్దరు కూడా నైతిక బాధ్యత వహించి మన తెలంగాణ రాష్ట్రానికి రావాల్సింది ఎరువులను తీసుకురావాల్సిందిగా లేకపోతే మీ పదవులకు రాజీనామా చేయాలని అదేవిధంగా 8 మంది బీజేపీ ఎంపీలను రాజీనామా చేయాలని హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో ఏ యం సి డైరెక్టర్ కోటలింగం, ఇందిరమ్మ కమిటీ మెంబర్ లక్కం నాంపల్లి, పార్టీ సోషల్ మీడియా శంకర్, మండల బీసీ యువ నాయకులు దేశెట్టి రాజశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ గౌడ్, బంగ్లా రాజు గౌడ్, ప్రసాద్ రావు , మల్లయ్య యాదవ్, అజ్మీరా భాస్కర్, కూడెల్లి ప్రవీణ్, టేకుమల్ల ప్రవీణ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## ముస్తఫా నగర్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహణ



**గంభీరావుపేట. ఆగస్టు 19 మన వార్త ప్రతినిధి..** గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామంలో మంగళవారం రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెల్త్ సూపర్వైజర్ సీతామహాలక్ష్మి ప్రజలను కోరారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి పలువురికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోహెల్త్ అసిస్టెంట్ జ్యోతి, మాజీ వార్డు సభ్యులు బండ రమేష్ ఆశా వర్కర్ సప్న, తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఒకే గదిలో రెండు అంగన్వాడీ కేంద్రాలు-ఇబ్బంది పడుతున్న పిల్లలు,సిబ్బంది



**-అసంపూర్తిగా అంగన్వాడీ భవనాలు...**

**-అధికారులు స్పందించాలి...**

**జమ్మికుంట, ఆగస్టు 19( మన వార్త ప్రతినిధి):**సాధారణంగా అంగన్వాడి కేంద్రానికి మరొకటి దూరంగా నిర్వహిస్తుంటారు. జమ్మికుంట మండలం పరిధిలోని కోరపల్లి గ్రామంలో మాత్రం ఒకే గదిలో రెండు కేంద్రాలు నిర్వహిస్తున్నారు. వీళ్ళ తరబడి ఇలానే కొనసాగుతుంది. గ్రామంలో వేరువేరు చోట్లా అంగన్వాడీ భవనాల నిర్మాణాలు చేపట్టారు.నిధుల కొరత నెపంతో గుత్తేదారు అసంపూర్తిగా వదిలేశారు. పక్కా భవనాలు లేక గత కొన్ని సంవత్సరాలుగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లోని ఒక గదిలో మధ్య తెర ఏర్పాటు చేసుకొని వన్ టూ అని రెండు కేంద్రాలు నిర్వహిస్తున్నారు. అదే గదిలో వ%శీ%ట చేస్తూ చదువు నేర్పిస్తున్నారు. ఈ సంవత్సరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగిందని,విద్యార్థులకు గదులు సరిపోవడం లేదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంగన్వాడీ కంద్రాన్ని ఖాళీ చేయించాడు. ప్రక్కనే వున్న జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాలలోని ఒక గదిలోకి కేంద్రాన్ని తరలించారు.అదికాస్తా ఎన్నికలకు సంబంధించిన గది కావడంతో సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.**అంగన్వాడీ టీచర్లు రమా, భాగ్య ఆవేదన..**గత పది సంవత్సరాలుగా కోరపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు విద్య నేర్పిస్తున్నా,ఇంతకాలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని ఒక గదిలోకి కేంద్రాన్ని కేటాయించారు.అప్పటినుండి ఇప్పటివరకు సజావుగానే కొనసాగింది. ఈ సంవత్సరం విద్యార్థులు పెరిగారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంగన్వాడీ కేంద్రాన్ని కాలిచేయమన్నాడు.చేసేది ఏమీ లేక ప్రక్కనే ఉన్న ఉన్నత పాఠశాలలో ఎన్నికలకు సంబంధించిన గదిని కేటాయించారు.త్వరలో ఎన్నికలు జరగనున్నాయి,ఎన్నికల సందర్భంగా మళ్లీ ఈ గది కాలిచేయవలసి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెండు సెంటర్లు కలిపి 20 మంది పిల్లలు ఉన్నారు,ఒకే గదిలో రెండు సెంటర్ల పిల్లలకు చదువు చెప్పడం,ఒకపక్క వంట చేయడం చాలా కష్టంగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు స్పందించి వేరే గదికి మార్చాలని కోరుతున్నారు.**అసంపూర్తిగా అంగన్వాడీ భవనాలు..**కోరపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మాణం అర్ధాంతరంగా అసంపూర్తిగా మిగిలిపోయింది.నిధులు రాలేదనే నెపంతో గుత్తేదారు అర్ధాంతరంగా వదిలేశారు.దీనితో అసంపూర్తి అంగన్వాడీ భవనంలో అసాంఘిక కార్యకలాపాలు నిలయంగా మారుతోంది.యువత మద్యం సేవించి మందుబాటిల్లు పగలగొట్టుతున్నారు.సిగరెట్లు తాగుతూన్నారు.గంజాయి కూడా వాడుతున్నారేమోనని గ్రామ ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.అధికారులు స్పందించి అసంపూర్తిగా మిగిలిన అంగన్వాడీ భవనాన్ని పూర్తి చేయాలని గ్రామస్తులు,అంగన్వాడి సిబ్బంది కోరుతున్నారు.





## ఘనంగా టిఎల్ఎం మేలా



**పెబ్బేరు.ఆగస్టు19(మన వార్త ప్రతినిధి)** పెబ్బేరు పట్టణంలో సహారా ఫంక్షనల్ వేదికగా నిర్వహించిన మండల టి ఎల్ ఎమ్ మేలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక ఎంఈఓ ఎస్.జయ రాములు మాట్లాడుతూ విద్యార్థుల్లో నిగూఢమైనటువంటి విద్యను వెలికి తీసేందుకు ఈ ఎఫ్ ఎల్ ఎన్,టి ఎల్ ఎం మేళాలు ఉపయోగపడతాయని.ఈరోజు ప్రదర్శించిన టిఎల్ఎం మేళాలో ఉపయోగించిన బోధన పరికరాలను అన్నింటిని పాఠశాలలో ఉపయోగించినట్లయితే విద్యార్థులో సర్వతో ముఖాభివృద్ధి గా తీర్చి దిద్దొచ్చని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పెబ్బేరు జెడ్పిహెచ్ఎస్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ విష్ణువర్ధన్ రావు.గుమ్మడం జడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నరసింహారావు. ఉపాధ్యాయులు చిన్న రాములు.దుర్గాప్రసాద్ యాదవ్.దయానంద్.రవికుమార్. వెంకటేష్. నాగశేషు.నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు...



**-కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ హనుమంత రావు మంగళవారం కలెక్టరేట్ మీని మీటింగ్ హాల్ లో కేక్ కట్ చేసి,ఫోటోగ్రాఫర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ అనేది కేవలం ఒక కళ మాత్రమే కాకుండా భావోద్వేగాలను , అను భూతులను , జీవితంలోని అద్భుత క్షణాలను సజీవంగా నిలిపే సాధనమని టెలిపారు. ప్రతి ఫోటో వెనుక ఒక కష్టపడే ఫోటోగ్రాఫర్ శ్రమ , ప్రతిభ దాగి ఉంటుందని , సమాజాన్ని స్ఫూర్తిదాయకంగా ఆవిష్కరించడంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర అపారమైనదని అన్నారు.అనంతరంఫోటో గ్రాఫర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ భాస్కరరావు , డిపిఆర్ఓ అరుంధతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకర కర్మాగారాలలో భద్రత ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి...



**-అధికారులు వివిధ వరిశ్రమల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్ట / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి** జిల్లాలో ప్రమాదకర కర్మాగారాల్లో భద్రతా ప్రమాణాలను పకడ్బందీగా చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం రోజు మినీ మీటింగ్ హాల్లో ప్రభుత్వ అధికారులు , వివిధ పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రసాయన ఔషధ పరిశ్రమల్లో ఇటీవల చోటు చేసుకున్న ఘోర ప్రమాదాలు మానవ ప్రాణ నష్టం కలిగించాయని , ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నివారణకు చేపట్టవలసిన చర్యలపై సమీక్షించారు. మొదటి దశలో పరిశ్రమల తనిఖీలు చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వం భద్రత విషయంలో రాజీ పడదని అన్నారు. ఫ్యాక్టరీలలో డ్రైర్లు , రియాక్టర్లు , పేలుడు ఉపశమన పానెల్ లు భద్రత వాల్వ్యాలు వంటివి కచ్చితంగా ఉండాలని ఆదేశించారు. కార్మికులకు నిరంతరం భద్రతా శిక్షణా కార్యక్రమాలు , మాక్ డ్రిల్స్ నిర్వహించాలి. కార్మికుల ప్రాణ భద్రత ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం కలిగినది. నిబంధనలు ఉల్లంఘించిన పక్షంలో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు , రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి , డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ శ్రీదేవి , అగ్ని మాపక అధికారి మధుసూదన్ రావు , పరిశ్రమల ప్రతినిధులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యానందించాలి...




**-ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు సూచించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన భోధన అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. మంగళవారం రోజు యాదాద్రి భువనగిరి మున్సిపల్ పరిధిలోని రాయగిరిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లడుతూ భారీగా వర్షాలు పడుతున్నందున విద్యార్థులు జాగ్రతగా ఉండాలని సూచించారు. విద్యార్థులు కరెంట్ స్తంభాల వద్దకు గాని వెళ్ల వద్దన్నారు. మీ గ్రామంలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లు ఉంటే విద్యార్థులు టీచర్లకు తెలియ జేయాలని చెప్పారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉంచకుండా గ్రామాల్లో ఉన్న గ్రామపంచాయతీ లోకి పంపాలన్నారు. విద్యార్థులను మీ గ్రామంలో అతి పేదవారు , ఇల్లు లేని వాళ్ళు ఉన్నట్లయితే మీయొక్క టీచర్స్ కి తెలియ జేయలన్నారు. అలాంటి వారికి ఇందిరమ్మ ఇళ్ళను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం హరినాథ్ రెడ్డి , ప్రభాకర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**పెబ్బేరు.ఆగస్టు19 (మన వార్త ప్రతినిధి)**


ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా పెబ్బేరు లైఫ్ స్టైల్ ఫోటోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షులు అజంత వెంకటన్న ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. స్థానిక సుభాష్ చౌరస్తాలోఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ ఫోటోగ్రాఫర్లు రహీం, నాగమలయలను పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఫోటోగ్రాఫర్ గుమ్మడం కృష్ణ కుటుంబానికి 15000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు అక్కి శ్రీనివాస్ గౌడ్, సురేందర్ గౌడ్, భాను ప్రకాష్ రెడ్డి, బీసీ పొలిటికల్ జెసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్ కార్యక్రమంలో పాల్గొని సీనియర్ ఫోటోగ్రాఫర్లను సన్మానించారు. అనంతరం సంఘ కార్యాచరణ, కమిటీ నిర్మాణం తదితర అంశాలను స్థానిక మార్కెట్ యార్డులో చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాము, భాస్కర్ ప్రధాన కార్యదర్శి నాగరాములు, కోశాధికారి వెంకట్రాంరెడ్డి, సభ్యులు కృష్ణ, విజయ్, చంటి, కురుమూర్తి, బీచ్పల్లి, బాల గౌడ్, మహేష్,జీకే మూర్తి, చిన్న రాజు, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ ఎస్ ఎస్, బీ జె పీ దిష్టి బొమ్మ దహనం..




**జమ్మికుంట, ఆగస్టు 19( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట లో ఎన్ ఎస్ యూ ఐ నాయకులు ఆర్ ఎస్ ఎస్, బీ జె పి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎన్ ఎస్ యూ ఐ జాతీయ అధ్యక్షులు వరుణ్ చౌదరి, తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు వెంకట స్వామి ఆదేశాలు మేరకు ఎన్ ఎస్ యూ ఐ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలో నిరసన కార్యక్రమాలు చేపట్టి ఆర్ ఎస్ – బీ జె పి దిష్టిబొమ్మలను మరియు ఎన్ సి ఇ ఆర్ టి వక్రీకృత మాడ్యూల్స్‌ను దహనం చేసి వ్యతిరేకం తెలిపామని ఎన్ ఎస్ యూ ఐ కరీంనగర్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్, బీ జె పి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్ సి ఇ ఆర్ టి ఇటీవల విడుదల చేసిన కొత్త చరిత్ర మాడ్యూల్‌లో భారతదేశ చరిత్రను వక్రీకరించి, పాక్షికంగా చూపించడం విద్యార్థుల సమాజాన్ని తీవ్రంగా కలచివేసిందని దని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ సి ఆర్ టి వెంటనే ఈ పాక్షిక, ద్వేషపూరిత మాడ్యూల్స్‌ను ఉపసంహరించాలి డిమాండ్ చేశారు. చరిత్రలో వాస్తవాలను మాత్రమే బోధించాలని, ఏ రాజకీయ పార్టీ సిద్ధాంతాలను బలవంతంగా రుద్దకూడదని అన్నారు. విద్యార్థుల భవిష్యత్‌తో ఆర్ ఎస్ ఎస్ – బీ జె పి రాజకీయాలు ఆడకూడదని హెచ్చరించారు. ఇది కేవల పాఠ్యపుస్తకాల సమస్య కాదనిఈ, ఇది భవిష్యత్ తరాల మనస్సులను విషపూరితం చేయడానికి బీ జె పి – ఆర్ ఎస్ ఎస్ విద్యార్థుల ఆలోచనలను కట్టిపడేయాలని ఎత్తుగడ వేస్తుందని అన్నారు. దేశానికి నిజమైన చరిత్ర బోధించాలిని అన్నారు. బీ జె పి చేస్తున్న ఎత్తులను ఎన్ ఎస్ యూ సీ అడ్డుకుంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యూ ఐ కరీంనగర్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు అజ్మత్,సమీర్, జియఉల్ అలీ, చరణ్, బబ్లు , శ్రీనాధ్, కిరణ్, సురేష్, అనిల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# వర్షం ముంపు సమస్యలు లేకుండా చూడాలని ఎమ్మెల్యే ఆదేశం




**వేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్ట 19 మన వార్త :** మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని వెంకటాపురం డివిజన్ రాజీవ్ నగర్, సాయి దత్త కాలనీ, మారుతి నగర్, బుదేవి నగర్ కాలనీలు వర్షాకాలంలో ముంపుకు గురి కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచనలు జారీ చేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఎస్.సి. చిన్ని రెడ్డి ప్రాంతాన్ని పర్యటించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ ప్రశాంతి, ఏఈ అరు?ణ్ పాల్గొన్నారు. కాలనీ వాసులు చంద్రశేఖర్, సత్యనారాయణ, శివకుమార్ నాయకులు, అనిల్ కిషోర్ గౌడ్, జనార్ధన్, విజయ్ శేఖర్, రాజు తదితరులు ఈ పర్యటనలో పాల్గొన్నారు.

# శివం భావి కాలనీలో తాగునీటి పైప్‌లైన్ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 19 మన వార్త :** అల్వాల్ సర్కిల్ లోని 133 డివిజన్ మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని శివం భావి కాలనీలో 3 లక్షల విలువైన తాగునీటి పైప్‌లైన్ పనులను ప్రారంభించారు. ఈ పనులు పూర్తి కావడంతో కాలనీలో తాగునీటి కనెక్షన్లు మెరుగుపడి, స్థానిక ప్రజల దీర్ఘకాలిక డిమాండ్ నెరవేరనుంది. ఈ కార్యక్రమంలో కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బృందం అధ్యక్షుడు రామ్ చందరం, సభ్యులు డేవిడ్, పాపన్న, రాణి, నర్సింహులు, అవినాష్, మనసా, లావణ్య తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీశైలం, శ్రీనివాస్ గౌడ్, దేవ, నవీన్, లడ్డూ రెడ్డి, స్వామి, సందీప్, వెంకటేష్, కొండల్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. కాలనీవాసుల అభ్యర్థన పై సిసి రోడ్ల హామీ కాలనీవాసుల అభ్యర్థన మేరకు వీబీ సిటీ సమీపంలోని శ్రీ శారద హోమ్స్‌ను సందర్శించారు. అక్కడి నివాసులు సిసి రోడ్లు వేయాలని కోరగా, త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కాలనీ అధ్యక్షుడు గురవ రెడ్డి, కిశోర్ కుమార్, రివిందర్, కృష్ణ, కీర్తి, లలిత తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాల భద్రత కోసం మాన్సూన్ సేఫ్టీ టీమ్' వాహనాల ప్రారంభం



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 19 మన వార్త :** తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి) ద్వారా మాన్సూన్ సేఫ్టీ టీమ్ (ఎంఎస్ టి) వాహనాలను 133 డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ ప్రారంభించారు. వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా తక్షణ చర్యలు తీసుకోవడం, డ్రైనేజ్ లైన్ శుభ్రపరచడం, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సహాయం అందించడం ఈ ప్రత్యేక బృందాల ప్రధాన లక్ష్యం. దీతో ప్రజా భద్రత మరింత మెరుగుపడనుంది. మచ్చ బొల్లారం పరిధిలోని సర్వేశ్వర గుట్ట వద్ద గత 5 నెలలుగా వాల్వ్ లీకేజీ సమస్య కారణంగా స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులతో పలు మార్లు చర్చించి, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరాం. అధికారుల హామీ మేరకు మరో 3 4 రోజుల్లో కొత్త వాల్వ్‌ను ఏర్పాటు చేయనున్నారు. దీతో ప్రజలకు తక్షణ ఊరట లభించనుంది. కార్పొరేటర్ జితేందర్‌హానాథ్‌హాఅన్నారు.

# ఇందిరమ్మ ఇంటి మొదటి బిల్లు ఖాతాలో జమ...



**-ఆనందం వ్యక్తం చేసిన మహిళ....**

**పెబ్బేరు.ఆగస్టు19 (మన వార్త ప్రతినిధి)**

పెబ్బేరు మండల రంగాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారురాలు దాది భారతమ్మ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రభుత్వం తరఫున మంజూరైన మొదటి ఇందిరమ్మ ఇంటి బిల్లు లక్ష రూపాయలు తమ ఖాతాలో సోమవారం జమ అయినందున ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు దాది భారతమ్మ మాట్లాడుతూ..గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఇల్లు మంజూరు చేయాలంటూ ఎన్నోసార్లు అధికారుల చుట్టూ తిరిగిన పట్టించుకోలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నేడు ఇందిరమ్మ ఇంటి పట్టా సర్టిఫికెట్,ను నాకు పిలిచి అందజేశారని,ఇందిరమ్మ రాజ్యంలో నిజమైన నిరుపేదలకు లబ్ధి చేకూరుతుందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇల్లు నిర్మించుకుంటున్న తనకి మొదటి 1 లక్ష రూపాయల బిల్లును తన ఖాతాలో వేసినందున తనకెంతో ఆనందంగా ఉందని ఆమె ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే మేఘారెడ్డికి, రంగాపురం కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి.రాంచంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# డాక్టరేట్ అవార్డు గ్రహీత కు ఘన సన్మానం...



**దేవరకద్ర,ఆగస్టు19(మన వార్త ప్రతినిధి)**

గ్లోబల్ అక్రిడేషన్ కౌన్సిల్,పాండి యూనివర్సిటీ ఆధ్వర్యంలో యునైటెడ్ నేషన్ నేషనల్ పీస్ యూనివర్సిటీ వారిచే అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ కి పాండిచ్చేరిలో గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ కు డాక్టరేట్ వచ్చిన సందర్భంగా మంగళవారం ఉదయం వారి నివాసంలో శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ జిల్లా స్టాఫ్ రిపోర్టర్, కాటేపాగ హుస్సేన్ ,డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు,జనం పవర్ పత్రిక జిల్లా స్టాపర్ గంధం రవికుమార్, ఎం.కురుమయ్య తెలుగు సత్తా పత్రిక మండల రిపోర్టర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంధం రవికుమార్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా సమాజ సేవ, ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం,దేశ వ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన పలువురు ప్రముఖులకు ఈ గౌరవ డాక్టరేట్లను ప్రధానం చేయగా, తెలంగాణ రాష్ట్రం నుంచి సామాజిక సేవ,ప్రజల శ్రేయస్సు విభాగంలో సతీష్ యాదవ్ ను ఎంపిక వనపర్తి జిల్లాకు గర్వించదగ్గ విషయం. మీకు లభించిన గౌరవానికి దోహదపడిన వనపర్తి పట్టణ,జిల్లా ప్రజానీకానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాలి. ఇది రాబోవు కాలంలో వనపర్తి జిల్లా ప్రజలకు మరింత సేవ చేయడానికి ఉపయోగ పడుతుంది అన్నారు.

# భువనగిరిలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు...



**-జెండాను ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షుడు భోగ చంద్రశేఖర్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**

186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక వినాయక చౌరస్తాలో జిల్లా అధ్యక్షుడు భోగ చంద్రశేఖర్ జెండా ఆవిష్కరణ గావించిన అనంతరం అందరికీ ఫోటోగ్రఫీ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి దిడ్డికాడి రాము మాట్లాడుతూ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం అంటే అద్భుతమైన కళారూపం అయిన ఫోటోగ్రఫీకి మనం నివాళులర్పించే రోజు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ చరిత్ర మొదటి ఛాయాచిత్రాన్ని నిసెఫోర్ నిప్సే కాగితంపై వెండి క్లోరైడ్ పూతతో తీశాడు. అయితే , ఫోటోను భద్రపరచడానికి కాగితం నుండి వెండి క్లోరైడ్ ను ఎలా తొలగించారు తెలియకపోవడంతో చివరికి ఫోటో పూర్తిగా మారింది. సంవత్సరాలు గడిచే కొద్ది ఛాయాచిత్రాలు మెరుగ్గా మొదట "స్టిల్ కెమెరా" తో ఆ విధంగా చిత్రాన్ని తీయగల సామర్థ్యంతో అమెరికాలోని పాత పశ్చిమాన్ని గురించి ఆలోచించండి , ఆ కెమెరాకు రెండవ ప్రపంచ యుద్ధం నాటి కెమెరాలకు ఉన్న తేడాలను ఆలోచించండి , ఆపై వాటిని ఆధునిక కెమెరాలతో పోల్చండి. సాంకేతికతలో వచ్చిన ప్రధాన మార్పులు ప్రపంచవ్యాప్తంగా జీవితంలోని ఏ ఇతర కోణానికైనా సమానంగా ఫోటోగ్రఫీని ప్రభావితం చేశాయని అన్నారు. కోడాక్ , కానన్ మరియు అనేక ఇతర బ్రాండ్లు అందుబాటులోకి వచ్చాయి. ఫోటోగ్రఫీ మార్కెట్ ఇంతగా అభివృద్ధి చెందడంలో ఆశ్చర్యం లేదు , ముఖ్యంగా కెమెరాలు మెరుగ్గా తేలికగా సులభంగా ఉపయోగించబడేలా సైనిక మరియు నిఘ సామర్థ్యాలు అందుబాటులోకి వచ్చాయి. అయినప్పటికీ ఫోటోగ్రఫీ రంగంలో జరిగే అన్ని ఆవిష్కరణలు సృజనాత్మకత , సైన్స్ మరియు పెద్ద మొత్తంలో కళ ఉన్నప్పటికీ , ఫోటోలను తీయడం ఫోటోల సమగ్రతను ఆస్వాదించడానికి మీ ఫ్రేమ్లను అభివృద్ధి చేయడంలో ఉన్న సాధారణ ఆనందాన్ని మించినది ఏమీ లేదు. అందుకే ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ కూడా మార్కెట్లోకి వస్తున్న నూతన టెక్నాలజీని అందిపుచ్చుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అప్పలకొండ , వల్లంశెట్టి సతీష్ , రావుల నాగరాజు , హరి , సురేష్ , రాజు , పెంట ఉపేందర్ , నగేష్ , శ్రీకాంత్ , నరేష్ , నర్సింగ్ , హహ్మద్ , రాజు , సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ తాహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ



**హనుమకొండ జిల్లా ఆగస్టు19(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి,భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు.మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా భూభారతి దరఖాస్తుల రికార్డులను తనిఖీ చేశారు.మండల పరిధిలోని రెవెన్యూ గ్రామాల వారీగా నిర్వహించిన సదస్సులలో భూ సమస్యల కోసం వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై తహసీల్దార్,ఇతర అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను గ్రామాల వారిగా త్వరగా పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సదానందం,నాయబ్ తహసిల్దార్ సంతోష్,ఇతర అధికారులుహాపాల్గొన్నారు.

## గంధమల్ల చెరువుకు పూజలు చేసిన ప్రభుత్వ విప్



**–ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గంధమల్ల చెరువుకు మంగళవారం రోజు ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మధ్య కురుస్తున్న వర్షాలకు చెరువులు నిండి మత్తడిలు దుంకుతున్నాయి. తుర్కపల్లి మండలంలోనే అతి పెద్ద చెరువు గంధమల్ల కూడా అలుగు పారుతున్న శుభ సందర్భంగా ప్రభుత్వ విప్ గంగమ్మకు , చీర , కుంకుమ , పసుపులు సమర్పించి మంగళ హారతులిచ్చి , కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో రైతులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వర్షం లేని సమయంలో నగముల చెరువును నింపడం దానితోపాటు మిగతా చెరువులను నింపడం జరిగిందని, ఇప్పుడు వరణ దేవుడు కరుణించి వర్షాలు సమృద్ధిగా కురవడంతో చెరువులన్నీ నిండుగా అలుగు పారడం జరుగుతుందని , ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ రైతులందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**ఇల్లంతకుంట, ఆగస్టు 19 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలంలోని తాళ్లపెల్లి,వెంకట్రావుపల్లె,రేపాక గ్రామాలలో మృతి చెందిన కుటుంబాలను మంగళవారం మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం ఆయన ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఒక చాయ్ హెూటల్‌లో యువకులతో కలసి చాయ్ తాగి,ఆప్యాయంగా పలకరించారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు,సెస్ డైరెక్టర్ మలుగారి రవీందర్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి,ఉప సర్పంచ్‌ల ఫోరమ్ మాజీ మండల అధ్యక్షుడు సాధుల్,గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామ శాఖ అధ్యక్షులు,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంటలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు




**ఇల్లంతకుంట,ఆగస్టు 19 (మన వార్త ప్రతినిధి):**

వేయి మాటలతో చెప్పే అర్థాన్ని ఒక్క ఫోటో ద్వారా చెప్పవచ్చని గూడ బాబు అన్నారు.ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఇల్లంతకుంట మండల కేంద్రంలోని మంగళవారం బస్టాండ్ ఆవరణలో ఫోటో,వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి ఫోటోగ్రఫి కేక్ కట్ చేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఫోటో,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు గూడ బాబు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లకు జీవన వృత్తి కల్పించిన గొప్ప వ్యక్తి డాగురే అని అన్నారు.ఆయన చేసిన కృషితోనే తమ కుటుంబాలు ఈ స్థాయికి వచ్చాయని ఆయన గొప్పతనాన్ని కొనియాడారు.ఫోటో వృత్తిలో ఉన్న యజమానులను ప్రభుత్వం గుర్తించి సంక్షేమ పథకాలు అందించి ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్రాల మోహన్,మఠం తిరుపతి,పిట్టల యాదగిరి,ఎంద్ర రాజు,మ్యాక శ్రీధర్,సార్గు వంశీ తదితరులు పాల్గొన్నారు.

## కేక్ కట్ చేసి వరల్డ్ ఫోటోగ్రఫీ డే వేడుకలు



**–వేములవాడ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్....**

**వేములవాడ టౌన్ ఆగస్టు 19 ( మన వార్త ప్రతినిధి )** వేములవాడ అర్బన్ మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రాఫర్ల దినోత్సవం సందర్భంగా వేములవాడ పట్టణంలోని సినారె కళామందిర్ వద్ద కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. వరల్డ్ ఫోటోగ్రాఫర్స్ డే సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి జ్ఞాపకాలను రేపటికి పదిలంగా అందించేది ఫోటోగ్రఫీ అని, గతకాలపు స్మృతులను ఎల్లవేళలా కళ్లకు కట్టినట్లు వీక్షింప చేసేది ఫోటోగ్రఫీ అని అలాంటి ఫోటోలను వృత్తిగా చేసుకుని, పదికాలాల పాటు పదిలంగా మనకు అందిస్తున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాగుల ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి జింక శ్రీధర్, వాసాల నాని, గంగిశెట్టి అనిల్, గుమ్మడి శ్రావణ్, చింతలటన ప్రశాంత్, గుడిసె మనోజ్ కుమార్, జింక శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్కువ ధరలో సాండ్ బజార్ లో ఇసుక లభ్యం



**–స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి..**

**హనుమకొండ జిల్లా ఆగస్టు 19(మనవార్త ప్రతినిధి):** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం టీజీఎండిసి ఆధ్వర్యంలో సాండ్ బజార్ ను ఏర్పాటు చేసిందని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం టీజీఎండిసి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సాండ్ బజార్ ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, టిజిఎండిసి అధికారులతో కలిసి రిబ్బన్ కట్ చేసిఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సాండ్ బజార్ లో నాణ్యమైన ఇసుక ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సాండ్ బజార్ లో అందుబాటులో ఉన్న నాణ్యమైన ఇసుకను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.టీజీఎండిసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాండ్ బజార్ లో వినియోగదారులకు సరిపడే విధంగా ఇసుక నిల్వలను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.ఇసుక కోసం వచ్చే లబ్ధిదారులకు సిబ్బంది ఉదయం 6 నుండి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉండాలన్నారు.సాండ్ బజార్ లో లభించే ఇసుకను తీసుకోవడానికి ఆన్లైన్లో బుక్ చేసుకోవాల్సి ఉంటుందని,ఆన్లైన్లో బుక్ చేసుకోవడం రాని వారికి సిబ్బందినే ఆన్లైన్లో ఇసుక బుకింగ్ చేసి అందించాలన్నారు.గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నందున ఆయా గ్రామాలలో ఇసుక అవసరాలను గుర్తించి ఆయా గ్రామాల వద్దకే ఇసుకను తీసుకెళ్లడానికి ఉన్న మార్గాలను చూడాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ఎంతో సహకారం అందిస్తుందని అన్నారు. స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో 80శాతం ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ అయిందని, ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ఇది అత్యధికమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు తక్కువ ధరలో లబ్ధిదారులకు ఇసుక అందించడమే లక్ష్యంగా సాండ్ బజార్ను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ జిల్లాలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్కువ రేట్ లో సాండ్ బజార్ లో ఇసుక లభించడం చాలా సంతోషంగా ఉందన్నారు.నాణ్యమైన ఇసుకను అందించే సాండ్ బజార్ ఏర్పాటుతో పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు.హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఉనికిచర్ల వద్ద రాష్ట్ర ప్రభుత్వం టీజీఎండిసి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సాండ్ బజార్లో నాణ్యమైన ఇసుక తక్కువ ధరలో అందుబాటులో ఉంటుందని,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.టీజీఎండిసి అధికారులు మాట్లాడుతూ టీజీఎండిసి పోర్టల్ ద్వారా,లేదా మీసేవ కేంద్రాల ద్వారా,ఆన్లైన్లో ఇసుకను బుకింగ్ చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో టీజీఎండిసి నోడల్ అధికారి శ్రీనివాస్,పిడి హౌసింగ్ సిద్ధార్థ నాయక్, హనుమకొండ,కరీంనగర్,పెద్దపల్లి ప్రాజెక్ట్ అధికారులు విష్ణువర్ధన్, వినయ్,రాజు,స్థానిక తహసిల్దార్ సదానందం,ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు,స్థానికులు పాల్గొన్నారు.

## రైతులను వేధిస్తున్న యూరియా కొరత




**– నాయకులు వ్యాపారులు కుమ్మక్కై ఆందోళనలో రైతులు...**

**– అసమర్థ పాలన వల్లే ఆత్మకూర్ యూరియా కొరత...**

**– బీఎస్పీ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ బసిరెడ్డి సంతోష్ రెడ్డి..**

**దేవరకద్ర,ఆగస్టు19(మన వార్త ప్రతినిధి)**

కొందరు నాయకులు,వ్యాపారులు కుమ్మక్కై కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని,ప్రస్తుతం సీజన్ లో వరి సాగు చేస్తున్న రైతన్నలకు యూరియా ఇబ్బందులు తీవ్రంగా ఎదుర్కొంటున్నారని బీఎస్పీ పార్టీ నియోజవర్గం ఇంచార్జ్ బసిరెడ్డి సంతోష్ రెడ్డి ఆరోపించారు.వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలంలో రైతులను వేధిస్తున్న యూరియా కొరత ప్రభుత్వానికి కనిపియ్యట్లేదని,తక్షణమే రైతులకు యూరియా ఇబ్బందులు లేకుండా అందజేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గంటలతరబడి లైన్లలో వేచివున్నా యురియా తమకు దొరుకుతుందన్న నమ్మకమూ లేదని ఆరోపణలు చేశారు.దీంతో తెల్లవారుజాము నుంచే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద పడగాపులు పడుతున్నారని కోరారు.సీజన్‌లో వరి పంట సాగుకు అవసరమైన యూరియా కోసం రైతన్నలు నిత్యం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం చుట్టూ తిరిగినప్పటికీ,కాంగ్రెస్ ప్రభుత్వం,అధికారుల నిర్లక్ష్యంతో ఇబ్బందులు తప్పడం లేదని విమర్శలు చేశారు.మంత్రి ఇలాకాలోనే యూరియా దొరకకపోవడంతో పంట సాగు చేసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎరువులు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎరువుల కోసం పడిగాపులు తీయాల్సిన పరిస్థితి తలెత్తుతుందని తీవ్ర ఆవేదన చెందారు.నాయకులు మాత్రం రాష్ట్రంలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే అంటూ గొప్పలు చెప్పుకుంటున్నారు తప్ప, రైతులకు కావలసిన ఎరువులను అందించడంలో ఘోరంగా విఫలం అయ్యారని కోరారు.ప్రజా పాలన పేరిట నాయకులు ప్రసంగాలను చేస్తూ మోసపూరితమైన హామీలు ఇస్తున్నారు తప్ప రైతులకు కావలసిన ఎరువులను అందించడంలో నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు.గత ప్రభుత్వంలో రైతులకు ఇలాంటి దుస్థితి రాలేదని,ఎప్పటికప్పుడు ఎరువులు అందడంతో పాటు సకాలంలో ఎరువులను వేసుకునే వారమని,ప్రస్తుతం కరెంటుతో పాటు,ఎరువులకు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకాయ మండప నిర్మాణానికి అనుమతులు తప్పనిసరి




**–ఎస్సై సృజన ..**

**నార్సింగి ఆగష్టు 19 (మన వార్త ప్రతినిధి)**

మెదక్ జిల్లా నార్సింగి మండల వ్యాప్తంగా వినాయక చవితి వేడుకలను శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని నార్సింగి ఎస్ఐ సృజన తెలిపారు.మంగళవారం ఎస్ఐ విలేకరులతో మాట్లాడుతూ గణేష్ మండపాల నిర్వహణ కొరకు ముందస్తుగా పోలీసుల అనుమతులు తీసుకోవాలని,ఆగస్టు 20 నుంచి ఆగస్టు 26 వరకు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు.మండపం నిర్వాహకులు కమిటీ వివరాలను దరఖాస్తులో నింపాలని పూర్తి వివరాల కోసం స్థానిక పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని పేర్కొన్నారు. పోలీసుల అనుమతులు లేనిదే మండపాలు ఏర్పాటు చేయడానికి వీలు లేదని అన్నారు.మండపాలతో రోడ్డు మొత్తం ఆక్రమించవద్దని వాహనాలు వెళ్లేందుకు స్థలం ఉంచాలని అన్నారు. మండపం నిర్వాహకులు విద్యుత్ శాఖకు డీడీ లు చెల్లించి విద్యుత్ కనెక్షన్ విధిగా తీసుకోవాలని విద్యుత్ శాఖ అనుమతులు తీసుకోవాలని సూచించారు.డీజేలకు అనుమతులు లేవని ఒక్క సౌండ్ బాక్స్ కు మాత్రమే అనుమతి ఉందని అందులోనూ భక్తి గీతాలు మాత్రమే పెట్టాలని రాత్రి 10 గం ల నుంచి ఉదయం 6 వరకు మైక్ లు బాక్స్ లు వినియోగించ వద్దని అన్నారు. విద్యాలయాలకు ఆసుపత్రులకు కార్యాలయాలకు ప్రార్థనా మందిరాలకు ఇబ్బంది కలగకుండా సౌండ్ బాక్స్ లను వాడాలని చెప్పారు.మండపాలలో ఇద్దరు నిర్వాహక సిబ్బంది 24 గం అందుబాటులో ఉండాలని భద్రతా కోసం సీసీ కెమెరాలు అమర్చు కోవడం మేలని అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు తప్పక చేపట్టాలని అన్నారు. వర్షాలను దృష్టిలో ఉంచుకొని మండపాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.ముఖ్యంగా సామరస్య శాంతియుత వాతావరణం లో వేడుకలు జరుపుకోవాలని ఇతరులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఎలాంటి వదంతులను నమ్మ వద్దని వదంతులను వ్యాప్తి చేయవద్దని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించిన వారి పై చట్ట పరమైన కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వినాయక చవితి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు నిర్వాహకులు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ సృజన విజ్ఞప్తి చేశారు.

## భారీ వర్ష సూచన.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**-పెబ్బేరు ఎస్ఐ యుగంధర్ రెడ్డి..**

**పెబ్బేరు.ఆగస్టు19 (మన వార్త ప్రతినిధి)** రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ సూచనలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెబ్బేరు ఎస్ఐ యుగంధర్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మండల ప్రజలకు వాతావరణ శాఖ సూచన మేరకు భారీనుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రజలు ఎవరు కూడా ఇండ్ల నుండి బయటికి రావద్దని చెరువులు, జలాశయాలు,కుంటలను చూడడానికి వెళ్లకూడదని ఆయన అన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండకూడదని తడిగా ఉన్న కరెంటు పోల్స్, ట్రాన్స్ఫార్మలను తాకవద్దని, గ్రామాలలో చేపల వేటకు ఎవరూ వెళ్ళవద్దని, రైతులు పొలాలలో విద్యుత్ మోటార్ వద్ద జాగ్రత్త వహించాలని, నీళ్లు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గరికి వెళ్ళరాదని, వాటర్ ఫాల్స్ లాంటి ప్రాంతాలను సందర్శించరాదని తెలిపారు.ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు అతి జాగ్రత్తగా ఉండాలని కోరారు. పిల్లలు,యువకులు ప్రమాదంగా ఉన్న చెరువుల దగ్గరకు వెళ్లకుండా తల్లి దండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## లోక కళ్యాణ కోసం సామూహిక కుంకుమార్చన



**వేములవాడ ఆగష్టు 19 ( మన వార్త ప్రతినిధి)** విశ్వహిందూ పరిషత్ సామాజిక సమరత ఆధ్వర్యంలో లోక కళ్యాణం, దేశ రక్షణ ,హిందూ సంఘటన కోసం వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో సామూహికంగా సింధూర కుంకుమ అర్చన నిర్వహించడం జరిగిందని గుమ్మల సత్యం పేర్కొన్నారు అనంతరం ముఖ్య వక్తగా శ్రీమతి శోభారాణి తెలంగాణ సామాజిక సమత మాట్లాడుతూ మహిళలు సామూహికంగా పూజలు చేయడం వల్ల హిందూ ఐక్యత లభిస్తుందని పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమంలో సుమారు 750 మంది మహిళలు భక్తి చేతులతో లలితా సహస్రనామాలు పారాయణం చేసుకుంటూ కుంకుమార్చన నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చేపూరి అశోక్, కార్యదర్శి ఆదిమూలం విద్యాసాగర్ ,తెలంగాణ గోరక్ష సభ్యులు ఊట్నూరి రాధాకృష్ణన్ రెడ్డి, జిల్లా ఉప అధ్యక్షులు స్వరూప రాణి కరసేవకులు ఘర్షకుర్తి వెంకన్న ,గడప కిషోర్ రావు, నాగుల రాముల్ ,గౌరీశెట్టి శ్రీనివాస్, డాక్టర్ చీకోటి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ బ్యాట్ తో భార్యను కొట్టిన భర్త



**చందుర్తి, ఆగష్టు 19 (మన వార్త )** చందుర్తి మండలంలో క్రికెట్ బ్యాట్ తో భార్య ను భర్త కొట్టిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. చందుర్తి మండలం రామారావు పల్లె గ్రామానికి చెందిన సల్ల సంపత్ కుమార్ తన భార్య అయిన సల్ల లహరి ని క్రికెట్ బ్యాట్ తో తలపై బలంగా కొట్టడంతో ఆమె తల పై తీవ్ర గాయం అయ్యింది. ఇరుగు పొరుగు వారు 108 కు సమాచారం ఇవ్వగా వెంటనే అక్కడికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది ఈయ టి గణేష్ నాయక్ పైలట్ తోట నరేందర్ ఆమెను చికిత్స నిమిత్తము వేములవాడ లోని ప్రైవేట్ ఆసుపత్రికి అంబులెన్స్ లో తరలించారు. గ్రామస్తుల కథనం ప్రకారం లహరి ఆ శుభ కార్యానికి పుట్టింటికి వెళ్తానని అడగడంతో వద్దంటూ భర్త సంపత్ కుమార్ అనడంతో ఇద్దరి మధ్య మాటా మాటా పెరిగి గొడవకు దారితీసిందని దానితో కోపంగా పక్కన ఉన్న బ్యాటుతో లహరిని తన భర్త సంపత్ కొట్టాడని తెలిపారు.

## పోలీసుల పహారాలో యూరియా విక్రయాలు



**చిన్న శంకరంపేట ఆగష్టు 19(మన వార్తా ప్రతినిధి)** ప్రభుత్వం ఓ వైపు యూరియా కొరత లేదని సూచిస్తున్న రైతులకు మాత్రం ఎక్కడ సరిపడా యూరియా అందడం లేదు చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి యూరియా వచ్చిందన్న సమాచారం తెలుసుకున్న రైతులు ఉదయం 6 గంటల నుండే క్యూ లైన్ లో నిలబడ్డారు, ఒక వ్యక్తికి రెండు సంచుల యూరియా బస్తాలు ఇస్తున్నారని సమాచారం తెలుసుకోవడంతో మహిళా రైతుల సైతం వచ్చి క్యూలో ఉన్నారు, ఉదయం 6 గంటల నుంచి యూరియా కోసం పడిగాపులు కాస్తున్నామని, ఇంటివద్ద వంట కూడా చేయకుండా వచ్చి వరుసలు నిలబడితే ఒకరికి రెండు సంచులే ఇస్తున్నారని, పిల్లలను పాఠశాలకు పంపించకుండా ఇంటివద్దె ఉంచి ఉదయం వచ్చి వరుసలో నిలబడితే సరిపడా యూరియా కూడా ఇవ్వడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి యూరియా కొరత లేకుండా చూడాలని ప్రతి రైతుకు సరిపడా యూరియా మందును అందించాలని వారు కోరారు

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**రామాయంపేట ఆగష్టు 19 (మన వార్త ప్రతినిధి)** మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొట్టమొదటి కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురె జన్మదినం పురస్కరించుకొని ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం నిర్వహించారు. లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంతో నైపుణ్యత కలిగిన ఫోటోగ్రాఫర్లు వృత్తినే నమ్ముకుని జీవిస్తున్నారని వారికి ప్రోత్సాహకాలు లేక ఎంతో మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు బన్సీ నాయక్ అన్నారు. సెల్ ఫోన్ రావడంతో ఫోటోగ్రాఫర్ వృత్తికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, లక్షలాది రూపాయలు పెట్టి కొత్త టెక్నాలజీ కెమెరాలు కొనే స్తోమత లేక ఫోటోగ్రాఫర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఫోటోగ్రాఫర్ల సమస్యలు పరిష్కారం కోసం ఒక వేదికను ఏర్పాటు చేయాలని, ఫోటోగ్రాఫర్ల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు రొయ్యల హరి ప్రసాద్, సంతోష్ రెడ్డి, రామకృష్ణ, నాని రాజ్ కుమార్,బన్సీనాయక్, సర్దార్ నాయక్,స్వామి, , బాబు, రాజ్ కుమార్, సాయిరాం ,స్వామి, సాయిరాం గౌడ్, శ్రీకాంత్, చింటూ, తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా గ్రామ దేవత పోశమ్మ బోనాల పండుగ



**శ్రీరంగాపురం ఆగస్టు 19 : (మన వార్త ప్రతినిధి)** శ్రీరంగాపురం మండల కేంద్రం తో పాటు పలు గ్రామాలలో ప్రజలు గ్రామ దేవత పోశమ్మ పండుగను వైభవంగా నిర్వహించడం జరిగింది.ప్రజలందరూ నిష్టగా వండిన అన్నం,బెల్లం,పచ్చిపులుసు అమ్మవారికి నైవేద్యంగా సమర్పించడం జరిగింది.ఈ బోనాన్ని మట్టి కుండ లేదా రాగి కుండలలో మహిళలు,యువతులు తలపై పెట్టుకొని డప్పు వాయిద్యాలతో పోచమ్మ గుడి చేరి అమ్మవారికి బోనం నైవేద్యంగా సమర్పించారు.ప్రజలందరూ సుఖ సంతోషాలతో,సిరి సంపదలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.

## ఘనంగా మంత్రి కొండ సురేఖ జన్మదిన వేడుకలు



**వరంగల్ ఆగస్టు19(మనవార్త ప్రతినిధి):**వరంగల్ జిల్లా మంత్రి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బిసి నాయకురాలు రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాలయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ -మురళీధర్ రావు ల జన్మదినాన్ని పురస్కరించుకొని సికెఎన్ కాలేజ్ కొండా యువసేన ప్రెసిడెంట్, వరంగల్ ఈస్ట్ యూత్ కాంగ్రెస్ నాయకుడు బత్తుల వినోద్ ఆధ్వర్యంలో సి.కేం కళాశాల వద్ద కేక్ కటింగ్ చేసి పండ్ల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిసిసి డెలికేట్ మెంబర్ నల్గొండ రమేష్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు తోట హరీష్ పాల్గొని కేక్ కటింగ్ చేసి పండ్ల పంపిణీ చేసిన అనంతరం నల్గొండ రమేష్ మాట్లాడుతూ మా అభిమాన నాయకురాలు కొండ సురేఖ -మురళీధర్ రావు లు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండి పేదలకు ఎప్పుడు సేవ చేసేలా భగవంతుడు శక్తి నివ్వాలని వేడుకున్నాడు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర మహిళా కార్యదర్శి గిరి పుష్ప,వరంగల్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోమలక్ష్మి,21,38,41డివిజన్ ప్రెసిడెంట్స్ కొమ్ముల సందీప్,మంద సన్నీ,నలుగుంటి బొబ్బిలి, వరంగల్ ఈస్ట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎండీ హుస్సేన్,20 వ డివిజన్ సోషల్ మీడియా కోఆర్డినేట్ గుర్రాల సాయి నాయకులు ఇనుగాల బాబు,నీలం మధు,నాగోతు మురళి,కుసుమ మురళి,మురుపట్ల సాయి,కొమ్ముల ప్రదీప్,ఎండి. పాషా,ఎండీ.సర్వర్, సునీల్,ఎండి నవాజ్, శరత్, శ్రీధర్,చంటి మరియు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు కొండ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


## నీటిని వృధా చేయకండా ఒడిసి పట్టాలి



**-మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్...**

**జమ్మికుంట, ఆగష్టు 19( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు నీటిని వృధా చేయకుండా వాటిని నిల్వ చేసుకోవాలని మంగళవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మిషన్ భగీరథ నీళ్లు వచ్చేటప్పుడు తమకు అవసరమైన నీటిని నిల్వ చేసుకోవాలని, నీటిని వృధా చేయకుండా వాటికి క్యాప్ (బీరడాలు) లు బిగించాలని ఆయన తెలిపారు. మిషన్ భగీరథ నీరు అధిక స్పీడ్ తో వస్తాయని, అదే మాదిరిగా ఆఫ్ చేసినప్పుడు రివర్స్ లో కూడా ప్రజలు వాటర్ లో వేసిన, ఇంటి ముందు డ్రైనేజ్ లో వేసిన పైప్ నుండి నీటిని వెనక్కి తీసుకొని, పైప్ లోనే స్టోర్ చేసుకుంటాయని, నీటిని మళ్ళీ విడుదల చేసినప్పుడు తిరిగి అదే పైపు నుండి నీరు వచ్చి దానిని సేవించిన వారికి రోగాలు వచ్చే ప్రమాదం ఉందని, ప్రజలు గమనించి పైపులకు డమ్మీలు బిగించుకోగలరని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని, మీ ఇంటి చుట్టూ పరిసరాలలో కొబ్బరి బొండాలు, టైర్లు వంటి వాటిలో వర్షపు నీరు నిల్వ ఉండి, దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుందని, వారంలో రెండు రోజుకు డ్రై డే నిర్వహించాలని ఆయన కోరారు. మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజలకు ఎల్లప్పుడూ ఆరోగ్యంతో ఉండాలని, పరిసరాలు ఎల్లప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రావణమాసం పూజలు



**-ప్రజలకు అందుబాటులోకి వైశ్య భవన్ - ఎన్ సీ రాజమౌళి..**

**గజ్వేల్ ఆగస్ట 19 మన వార్త ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో గత ప్రభుత్వం కేటాయించిన నిధులతో నిర్మించిన వైశ్య భవన్ అందుబాటులోకి వచ్చిందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి అన్నారు, సోమవారం గజ్వేల్ వైశ్య భవన్ లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రావణమాసం పూజలు వైభవంగా నిర్వహించారు గణపతి పూజ, హెూమం, శివపార్వతుల కల్యాణం,సామూహిక సత్యనారాయణ వ్రతాలు,సామూహిక వాసవి పారాయణం,నిర్వహించి అనంతరం తీర్థ ప్రసాదాలు మహా అన్న ప్రసాదం అందజేశారు ఈ సందర్భంగా మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ గజ్వేల్ లో నిర్మించిన వైశ్య భవన్ అందుబాటులోకి వచ్చిందని ఈ వైశ్య భవన్ ను అందరూ వినియోగించుకోవాలని సూచిస్తూ, శ్రావణమాసం పూజలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆర్యవైశ్య నాయకులు మహిళలు యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, ఆగస్టు 19( మన వార్త ప్రతినిధి):** రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పుట్టిన రోజు సందర్భంగా దేవస్థాన చైర్మెన్ ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండల కేంద్రం లో శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం లో అర్చన, పూజ కార్యక్రమాలు చేసిన తర్వాత కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థాన చైర్మెన్ మాట్లాడుతు కొండాసురేఖ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో ఉండాలని, ప్రజా సేవలో నిమగ్నమై రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ప్రజా పాలనలో ప్రజలకు సేవ చేసేభాగ్యం కల్పించాలని ఆ దేవుణ్ణి కోరుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం, పజిల్ రెహమాన్, రమేష్, తిరుపతిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, సతీష్, లింగయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీపీ రాధాకృష్ణన్ ను కలిసిన ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాత...

ఈ మద్దతు ఎన్డీఏకు కీలకంగా మారుతుంది.రాజకీయ సమీకరణాలపై బీజేపీ పూర్తి స్థాయిలో దృష్టిపెట్టింది. ఇతర పార్టీల మద్దతు కోసం చర్యలు మొదలయ్యాయి. ఈ బాధ్యతను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేపట్టారు.తమిళనాడు సీఎం స్టాలిన్, వైఎస్ జగన్‌లతో రాజ్‌నాథ్ ఫోన్‌లో మాట్లాడారు. ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరారు. తమిళనాడుకు చెందిన రాధాకృష్ణన్‌కు రాష్ట్ర పార్టీ మద్దతు దొరకడం గెలుపు అవకాశాలను పెంచుతుంది. ఇందాకా ఎన్డీఏ అభ్యర్థిపై దృష్టి కేంద్రీకృతమైంది కానీ, నేడు ఇండియా కూటమి నుంచి కూడా అభ్యర్థిని ప్రకటించనున్నారు.కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ విషయాన్ని వెల్లడించారు.భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరుగుతున్నాయి. సోమవారం అభ్యర్థిని ప్రకటిస్తాం, అని ఆయన తెలిపారు.67 ఏళ్ల సీపీ రాధాకృష్ణన్ రాజకీయంగా అనుభవజ్ఞుడు. కోయంబత్తూరు నుంచి రెండు సార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. ఆయనకు ఆర్ఎస్ఎస్‌తో బలమైన అనుబంధం ఉంది. ఓబీసీ వర్గానికి చెందిన ఆయన, పార్టీ శ్రేణుల్లో విశ్వాసాన్ని గెలుచుకున్నారు.ఇప్పటికే బలంగా ఉన్న ఎన్డీఏ, మిత్రపక్షాల మద్దతుతో మరింత మెరుగైన స్థితిలోకి వస్తోంది. అయితే ఇండియా కూటమి అభ్యర్థి ఎవరు? ఎంత మేర మద్దతు సంపాదించగలరు? అన్నది వేచి చూడాల్సిందే.

# వానదేవుడు కాంగ్రెస్ పార్టీ కి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రతి ఏటా కరుణిస్తుండు



**గంభీరావుపేట. ఆగస్టు 19 మన వార్త ప్రతినిధి..**
నిండుకుండలా మారిన ఎగువ మానేరులో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు కేటీఆర్ అసమర్థతవల్లే నైన్త్ ప్యాకేజీ పనులు ఆగిపోయినయి వానదేవుడు కాంగ్రెస్ పార్టీ కి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రతి ఏటా కరుణిస్తుండని దీంతో రాష్ట్రంలోని ప్రాజెక్టులు చెరువులు కుంటలన్నీ నిండుతున్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు, రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలోని ఎగువ మానేరు ప్రాజెక్టు ఇటీవల కురిసిన వరద నీటికి నిండిపోయి మత్తడి దూకుతుండడంతో ఆ ప్రాజెక్టును కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం సందర్శించారు,ప్రాజెక్టు వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగమ్మకు తల్లికి పసుపు కుంకుమ పూలు సమర్పించుకొని టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హామీద్ మాట్లాడుతూ మాజీమంత్రి స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ అసమర్థతవల్లే నైన్త్ ప్యాకేజీ పనులు ఆగిపోయి ఈ ప్రాంత రైతుల పట్ల సవతి తల్లి ప్రేమ వొలక బోసి అన్యాయం చేశాడని ఆయన ఆరోపించారు,రాష్ట్ర భారీ నీటిపారుల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఇటీవల రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా నిర్వహించిన జిల్లా సమీక్ష సమావేశంలో నైన్త్ ప్యాకేజీ పనులను పూర్తి చేసి ఈ ప్రాంత రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారని హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిచేసి రైతులకు అండగా నిలుస్తామన్నారు,ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎగువ మానేరు ప్రాజెక్టు నిండడం వల్ల గంభీరావుపేట ముస్తాబాద్ ఎల్లారెడ్డిపేట మండలాల ఆయకట్టు రైతులతో పాటు తాము కూడా సంతోషపడుతున్నామన్నారు,ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని పథకాలను పక్షపాతం లేకుండా సబండ వర్గాల ప్రజలకు బిజెపి బిఆర్ఎస్ పార్టీ ల కార్యకర్తలకు కూడా వర్తింపజేస్తున్నామని ఆయన గుర్తు చేశారు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మాట్లాడుతూ వర్షం పడడం కొంత లేట్ అయితే దానికి కారణం రేవంత్ రెడ్డే అంటూ బిజెపి బీఆర్ఎస్ పార్టీ నాయకుల విమర్శలను వానదేవుడు కరుణించి వారి నోళ్లను మూయించాడని ఆయన అన్నారు యూరియా కొరతకు కాంగ్రెస్ పార్టీని బదనాం చేయడం బిఆర్ఎస్ పార్టీకి అలవాటైపోయిందని రైతులను ప్రతి విషయంలో రాజకీయం చేస్తున్నారని తప్పు దోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు,ప్రాజెక్టును సందర్శించిన వారిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ భాయ్, కోమీరి శెట్టి తిరుపతి పటేల్, ఏఎంసి ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, తాజా మాజీ సర్పంచ్ రవీందర్ గుప్తా , కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి మెండే శ్రీనివాస యాదవ్ పందిర్ల శ్రీనివాస్ గౌడ్, మానేరును సందర్శించారు.

# వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్ర నిర్వహణ అద్భుతం



**–సంతృప్తి వ్యక్తం చేసిన కంచి పీఠాధిపతి...**
**–క్షేత్ర అభివృద్ధిపై వివరించిన చైర్మన్ చంద్రశేఖర శర్మ...**
**గజ్వేల్ ఆగస్టు 19 మన వార్త ప్రతినిధి**
కంచి పీఠం ఆధ్వర్యంలోని వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్ర నిర్వాహణ, పనితీరు అద్భుతంగా ఉందని కంచి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ స్పష్టం చేశారు. తిరుపతి క్షేత్రంలోని మహా పాదుకా కంచి మఠంలో చతుర్మాస్య దీక్షలో ఉన్న స్వామివారిని మంగళవారం వర్గల్ క్షేత్ర వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ, యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో అభివృద్ధి కమిటీ సభ్యులు స్వామివారిని కలిసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా శ్రీ శారద స్మార్త వేద విద్యాలయం, క్షేత్ర నిర్వహణ, చేపడుతున్న నిర్మాణాలు, అభివృద్ధి పనులు, భవిష్యత్తు ప్రణాళిక తదితర కంచి స్వామివారికి వివరించారు. అలాగే సెప్టెంబర్ 22వ తేదీ నుండి ప్రారంభం కానున్న శ్రీ విద్యాధరి శరన్నవరాత్ర మహోత్సవాల నిర్వహణకు అనుమతి పొందుతూ పొందుతూ స్వామి వారిని ఆహ్వానించారు. శ్రీ కంచి పీఠం ఉత్తరాధికారి శ్రీ సత్య చంద్ర శేఖర సరస్వతి స్వామివారి పరిచయ కార్యక్రమం నిర్వహించగా, వర్గల్ ఆలయం భక్తులకు చక్కటి వసతులు కల్పిస్తూ, గొప్ప ఆధ్యాత్మిక క్షేత్రంగా విలసిల్లాలని ఆకాంక్షించారు.

# రాష్ట్ర బోర్డర్లో రాకపోకలు బంద్




**వాజేడు ఆగస్టు 19 మనవార్త**
రెండు రోజులుగా భారీ వర్షాలు ఎగువున ఉన్న మహారాష్ట్ర,ఛత్తీస్గడ్ రాష్ట్రలలో కురుస్తుండడంతో గోదావరి నది మట్టం పెరగడం వలన ములుగు జిల్లాలోని వాజేడు మండలం టేకులగూడెం గ్రామ శివారు 163 వ జాతీయ రహదారిపై రేగిమాకు బ్రిడ్జి దగ్గర గోదావరి నీరు చేరడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ప్రైవే మునిగడంతో వాహనాలు రాకపోకలు చేయడం వలన ప్రమాదాలు జరుగుతాయానే ఉద్దేశంతో వెంకటాపురం సీఐ ముత్యాల రమేష్ ,పేరూరు ఎస్సై కృష్ణప్రసాద్ సిబ్బందితో మునిగిపోయిన రోడ్డుపై ఇరువైపులులా వాహనాలు రాకపోకలు జరగకుండా బారికేడ్లకు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసులు, పంచాయతీ సెక్రటరీ రవీందర్, పంచాయతీ సిబ్బంది,గ్రామ పెద్దలు ఆనందరావు పాల్గొన్నారు.

# ఓయూ కు సీఎం రేవంత్ రెడ్డి రాకను స్వాగతిస్తున్నాం: ఓయూ జెఏసి

**–నూతన హాస్టల్ ల కు తెలంగాణ అమరవీరులు సిరిపురం యాదయ్య కానిస్టేబుల్ కిష్టయ్య పేర్లను పెట్టాలి ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి...**
**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఆగస్టు 19, మనవార్త.**
ఓయూలో నూతన హాస్టల్ ల శంకుస్థాపన ప్రారంభోత్సవానికి వస్తున్న తెలంగాణ రాష్ట్ర సీఎం ఎనుముల రేవంత్ రెడ్డిని స్వాగతిస్తున్నామని ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో ఈనెల 21న పలు హాస్టల్లో శంకుస్థాపన ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డి రావడానికి ఓయూ జేఏసీ స్వాగతిస్తుంది. నూతనంగా ప్రారంభించే హాస్టళ్లకు తెలంగాణ అమరవీరులు సిరిపురం యాదయ్య, కానిస్టేబుల్ క్రిష్టయ్య పేర్లను పెట్టాలని విద్యార్థుల తరఫున విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ లోని 10 యూనివర్సిటీలో టీచింగ్ నాన్ టీచింగ్, బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, ఉస్మానియా యూనివర్సిటీకి ఎక్కువ నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో దరువు రమేష్, రాజేందర్,రమేష్,శివాజీ, కుమార్,జలంధర్,శ్రీనివాస్, ప్రశాంత్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్ ఓ ప్లాంట్ ను ప్రారంభించిన భాగ్యనగర్ వైశ్య యూత్ అధ్యక్షులు...




**చేగుంట ఆగష్టు 19 (మన వార్త ప్రతినిధి)**
చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో భాగ్య నగర్ వైశ్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేశారు,మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్ ,మండల ఎంఈఓ నీరజ ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి ల తో కలిసి ఆర్వో ప్లాంట్ ను ప్రారంభించారు. భాగ్య నగర్ వైశ్య యూత్ అసోసియేషన్ ఫౌండేర్ మరియు మాజీ అధ్యక్షులు చందా నాగరాజు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేగుంట పాఠశాలలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయవలసిందిగా అయిత పరంజ్యోతి కోరగానే ప్లాంటు ఏర్పాటు చేశామని,పాఠశాల విద్యార్థులకు మంచినీటినీ అందించడం లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలలో 30 వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశామని, వారు తెలిపారు ఐదు పాఠశాలలను దత్తత తీసుకొని వాటిని అభివృద్ధి చేస్తున్నామని, ఎక్కడ ప్రభుత్వ పాఠశాలలకు అవసరం ఉన్న వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని వాడు తెలిపారు, చేగుంట ఎంఈఓ నీరజ పాఠశాలల్లో టాయిలెట్స్ నిర్మాణం గురించి అడగగా అధ్యక్షులు వంశీ కృష్ణ స్పందిస్తూ ఆలోచించి పరిగణలోకి తీసుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ వైశ్య యూత్ అసోసియేషన్ అధ్యక్షులు వంశీకృష్ణ ఆకారపు,సెక్రటరీ సోమా సాయినాథ్, కోశాధికారి వినీత్ కుమార్ పద్మ, మాజీ అధ్యక్షులు ఉదయ్ కృష్ణ అప్పన్న, శ్రీధర్ కల్లూరి, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా సరఫరా లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**–బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు....**
**రంజిత్ గౌడ్ నిజాంపేట ఆగష్టు 19(మన వార్త ప్రతినిధి)**
రైతులకు సకాలంలో యూరియా అందించే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు రంజిత్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు యూరియా అందించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. నిజాంపేట మండలానికి వెయ్యి మెట్రిక్ టన్నుల యూరియా అందించినప్పటికీ మిగతా గ్రామాలలోని సొసైటీలకు యూరియా రాకపోవడంతో సొసైటీ వద్ద రైతులు బారులు తీరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కేసీఆర్ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో యూరియాను అందించారని.ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించకపోవడం దారుణం అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనాటి రోజులు తెస్తారో అనే దానికి ఇది ఒక నిదర్శనం అని తెలిపారు.ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుబుద్ధి తెచ్చుకొని రైతులకు సకాలంలో యూరియాను అందించాలని రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన ఏవ్సం బాగుపడినట్లు చరిత్ర లేదన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్,పెద్ద పైడి మోహన్ రెడ్డి,ఉన్నారు.

# 40 ఏళ్లుగా ఫొటోగ్రఫీయే ప్రాణంగా



**మల్యాల, ఆగష్టు 19(మన వార్త ప్రతినిధి)**
మల్యాల మండల కేంద్రానికి చెందిన మండలోజు శ్రీనివాస్ 4 దశాబ్దాలుగా ఫొటోగ్రాఫర్ వృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. జగిత్యాల జిల్లాలోనే మొట్టమొదటిసారిగా ఆర్ట్ ఫొటోగ్రఫీలో జాతీయ స్థాయిలో ఏఎఫ్ఐపి, ఈఎఫ్ఐపి రెండు హానర్స్‌ను అందుకున్నారు. ఎన్నో అవార్డులతో పాటు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్‌ను సొంతం చేసుకున్నారు. అనేకమంది ప్రముఖుల నుంచి సన్మానాలు, ప్రశంసా పత్రాలను సైతం అందుకొని పలువురి మన్ననలను పొందారు.

# నిజాంపేట పోలీస్ స్టేషన్లో శాంతి కమిటీ సమావేశం




**–వినాయక చవితి పండుగను శాంతియుత వాతావరణం జరుపుకోవాలి సిఐ... వెంకటరాజా గౌడ్ నిజాంపేట ఆగష్టు 19 (మన వార్త ప్రతినిధి)**
వినాయక చవితి పండుగ వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని రామాయంపేట సిఐ వెంకట రాజా గౌడ్ ఈ సందర్భంగా మంగళవారం పోలీస్ స్టేషన్ లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన వినాయక చవితి మండప నిర్వహకులను పలు సూచనలు సలహాలు తెలియచేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ వినాయక మండపం ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు.వినాయకుల ఊరేగింపులో తప్పకుండా పోలీస్ అనుమతి పొందాలని. ప్రతి గణపతి మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే ఇబ్బందులు తలెత్తవన్నారు.మండపాల వద్ద ఇద్దరిని వాలంటీర్లు ఏర్పాటు చేసుకోవాలని.ఏదైనా అత్యవసర తక్షణ సాయం అవసరమైనప్పుడు 100కు డయల్ చేయాలన్నారు. వినాయక నిమజ్జనం సమయంలో ఎలాంటి డీజీలకు పర్మిషన్ లేదని చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ రాజేష్,హెడ్ కానిస్టేబుల్ మురళీధర్, రైటర్ రాజు,కానిస్టేబుల్ మహేష్,ఆమని, మానస,మాజీ ఎంపీటీసీ చింతల స్వామి,మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్అజిజ్,వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్ మావురం రాజు, రంజిత్ గౌడ్,పన్యాల వెంకటరెడ్డి,వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,నాయిని లక్ష్మణ్,ప్రశాంత్ గౌడ్,గ్రామస్తులు చలమేటి నాగరాజు,ఇక్బాల్,తలహ, తదితరులు పాల్గొన్నారు.

# 'హలగలి' చరిత్రలో ఒక అధ్యాయం



హీరో డాలీ ధనంజయ, సప్తమి గౌడ ప్రధాన పాత్రల్లో సుకేష్ నాయక్ దర్శకత్వంలో యార్లగడ్డ లక్ష్మీశ్రీనివాస్ సమర్పణలో కళ్యాణ్ చక్రవర్తి ధూళిపాళ్ల నిర్మిస్తున్న హిస్టారికల్ ప్రాజెక్ట్ 'హలగలి'. ఈ చిత్రం రెండు భాగాలుగా తెరకెక్కుతోంది. కన్నడ, తెలుగు, తమిళం, మలయాళం, హిందీలో చిత్రీకరిస్తున్నారు. గ్రాండ్‌గా జరిగిన ప్రెస్ మీట్‌లో ఈ సినిమా గ్లింప్స్‌ని లాంచ్ చేశారు మేకర్స్. ప్రెస్ మీట్‌లో హీరో డాలీ ధనంజయ మాట్లాడుతూ.. 'హలగలి అన్ టోల్ స్టోరీ. ఈ సినిమాలో పార్ట్ కావడం గర్వంగా భావిస్తున్నాను. నిర్మాత కళ్యాణ్, డైరెక్టర్ సుకేష్ చాలా ప్యాషన్‌తో ఈ ప్రాజెక్టుని రూపొందిస్తున్నారు. ఈ గ్లింప్స్ అందరికీ నచ్చడం ఆనందంగా వుంది' అని అన్నారు. ప్రొడ్యూసర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ.. 'హలగలి చరిత్రలో ఒక అధ్యాయం. బ్రిటిష్‌కి వ్యతిరేకంగా వారు చేసిన పోరాటం చిరస్మరణీయం. కన్నడలో పదో తరగతి పాఠ్యాంశంలో కూడా ఇది ఉంది. దీని గురించి చాలామంది రీసెర్చ్‌లు చేశారు. ఈ సినిమా గురించి రీసెర్చ్ చేస్తున్నప్పుడు మాకు గూస్ బంప్స్ వచ్చాయి. ఇది ఒక పార్ట్‌లో చెప్పాల్సింది కాదు. రెండు పార్టులుగా చెప్పాల్సిన కథని అప్పుడే నిర్ణయించుకున్నాము. సినిమాలో డాలీ గారి క్యారెక్టర్ చాలా పవర్‌ఫుల్‌గా అద్భుతంగా ఉండబోతుంది. సప్తమిది మాస్ క్యారెక్టర్' అని తెలిపారు. డైరెక్టర్ సుకేష్ మాట్లాడుతూ.. '40 శాతం షూటింగ్ పూర్తయింది. ఇది ఒక పార్ట్‌లో చెప్పే కథ కాదు. ఈ కథ వెనుక చాలా గొప్ప చరిత్ర ఉంది. అందుకే రెండు పార్ట్స్‌గా తీసుకొస్తున్నాము' అని తెలియజేశారు. ఈ సమావేశంలో హీరోయిన్ సప్తమి గౌడ పాల్గొన్నారు.


# 'సారే జహాసే అచ్చా' సిరీస్ రివ్యూ



'సారే జహాసే అచ్చా' అనే టైటిల్ వినగానే దేశభక్తి గల కథ అని అర్థమవుతుంది. ఇది మాత్రం ఓ స్పై థ్రిల్లర్, కానీ అందులో మనసుని హత్తుకునే దేశసేవా భావన నిండిపోతుంది. ఈ వెబ్‌సిరీస్‌ను సుమిత్ పురోహిత్ డైరెక్ట్ చేశారు. బాంబే ఫేబుల్స్ బ్యానర్ పై తెరకెక్కిన ఈ సిరీస్ కథ 1970ల నాటి భారత–పాకిస్థాన్ మధ్య పరిస్థితుల చుట్టూ తిరుగుతుంది. ప్రతీక్ గాంధీ ప్రధాన పాత్రలో విశ్లేషణాత్మక నటనతో మెప్పించగా, సన్నీ హిందూజా తీవ్ర స్వభావం గల విలన్‌గా నిలిచాడు. రజత్ కపూర్, తిలోత్తమా షోమ్, అనూప్ సోనీ వంటి పాత్రధారులు సీరీస్‌కు ప్రాణం పోసారు. కథ ప్రారంభం 1970లో. పాకిస్థాన్ అణుశక్తి కోసం ప్రయత్నాలు ప్రారంభిస్తుంది. ఈ సమాచారం 'రా' చీఫ్ కావో (రజత్ కపూర్)కు చేరుతుంది. భారత ప్రభుత్వం తక్షణ చర్యలకు వెళ్తుంది. మిషన్‌కు ఎంపికవుతాడు స్పై ఆఫీసర్ విష్ణు శంకర్ (ప్రతీక్ గాంధీ). తన పెళ్లి తర్వాత భార్యతో పాటు పాకిస్థాన్ వెళ్లే ప్లాన్ వేస్తాడు. అక్కడి పరిస్థితులు తీవ్రమైనవైపు మలుస్తాయి. మిషన్ సక్సెస్ అయితే భారత్‌కి విజయం. విఫలమైతే అతని ఉనికే ప్రశ్నార్థకం. ఈ కథలో దేశభక్తి ఒక వైపు ఉంటే, గుండెను తాకే ప్రేమ కథ కూడా మరో వైపు సాగుతుంది. దేశసేవ కోసం ఒక వ్యక్తి ఎలా తన వ్యక్తిగత జీవితాన్ని పణంగా పెడతాడో చూపించారు. మోహినితో పెళ్లైన తర్వాతే పాక్ వెళ్లడం, అనుమానాలు రాకుండా ఉండే వ్యూహం. సిరీస్‌లో 70ల నాటి కాలాన్ని బాగా చూపించారు. వస్తువుల నుంచి కార్లు, కాస్ట్యూమ్స్ దాకా ప్రతీ అంశంలో జాగ్రత్త వేశారు.

# రుక్మిణి వసంత్..

## వెయ్యి కోట్ల హీరోయిన్



కన్నడ హీరోయిన్ రుక్మిణి వసంత్ సప్తసాగారాలు దాటి సైడ్ ఏబి ఇతర భాషల్లో అంత విజయం సాధించకపోయినా తనకొచ్చిన పేరు మాత్రం చాలా పెద్దది. తర్వాత చేసిన సినిమాలు ఆశించిన విజయం సాధించనప్పటికీ ఆఫర్లు మాత్రం ఆగడం లేదు. నిఖిల్ అప్పుడో ఇప్పుడో ఎప్పుడో, విజయ్ సేతుపతి ఏస్ దారుణంగా బోల్తా కొట్టినా తనకేం తేడా జరగలేదు. శ్రీమురళి బఘీరా ఫ్లాప్ కాగా శివరాజ్ కుమార్ భైరతి రనగల్ ఓ మోస్తరుగా కర్ణాటకలో ఆడింది. ఇప్పుడు తన చేతిలో జూనియర్ ఎన్టీఆర్ – ప్రశాంత్ కాంబో మూవీ ఉంది. షూటింగ్ ఇప్పటికే మొదలుపెట్టిన ఈ యాక్షన్ డ్రామా వచ్చే ఏడాది జూలైలో విడుదల కానుంది. రాబోయే అక్టోబర్ 2 విడుదల కాబోయే కాంతార చాప్టర్ 1లోనూ నటించి మరో బంపర్ ఆఫర్ కొట్టేసింది. హీరో కం దర్శకుడు రిషబ్ శెట్టి ఆమెకు పవర్ ఫుల్ క్యారెక్టర్ ఇచ్చినట్టు టాక్ ఉంది. ఇవి కాకుండా తాజాగా యష్ టాక్సిక్ లోనూ ఛాన్స్ కొట్టేసినట్టు ముంబై అప్డేట్. గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ గ్యాంగ్ స్టర్ డ్రామాలో హీరోయిన్ కియారా అద్వానీ కాగా ఇప్పుడు రుక్మిణి వసంత్ పేరు వినిపించడం చూస్తుంటే యష్ కి జోడిగా ఇద్దరు భామలు ఉంటారనే విషయం అర్థమవుతోంది. నయనతార, హ్యూమా ఖురేశీ, తారా సుతారియా ఇతర తారాగణం కాగా మార్చి రిలీజ్ కు రెడీ చేస్తున్నారు. ఇవి కాకుండా శివ కార్తికేయన్ సరసన ఒక తమిళ మూవీ రుక్మిణి వసంత్ ఖాతాలో ఉంది. వాస్తవానికి తారక్ నీల్ సినిమా ఒప్పుకున్నప్పుడు అది రిలీజయ్యే దాకా ఇంకే కమిట్ మెంట్స్ ఇవ్వకూడనే నిబంధన రాసుకునట్టు అప్పట్లో టాక్ వచ్చింది.

# సత్తాచాటిన భారత షూటర్లు

## తొలి రోజే నాలుగు పతకాలు



కజకస్థాన్‌లో జరుగుతున్న ఏసియన్ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో భారత్ శు భారంభం చేసింది. తొలి రోజే పతకాల వేట మొదలుపెట్టింది. సోమవారం నాలుగు పతకాలు దక్కగా.. అందులో గోల్డ్ మెడల్ ఉండటం విశేషం. పురుషుల జూనియర్ 10 మీటర్ల ఎయిర్ పిస్టోల్ ఈవెంట్‌లో కపిల్ విజేతగా నిలిచాడు. ముందుగా క్వాలిఫికేషన్ రౌండ్‌లో భారత షూటర్లు ఆంటోనీ(582), ముకేశ్(582), కపిల్(579) సత్తాచాటి వరుసగా 2, 3, 4 స్థానాల్లో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించారు. మెడల్ రౌండ్‌లో కపిల్ అదే జోరు కొనసాగించాడు. 243 స్కోరుతో అగ్రస్థానంలో నిలిచి స్వర్ణ పతకం సాధించాడు. ఇక, ఆంటోనీ 220.7 స్కోరుతో మూడో స్థానంలో నిలిచి కాంస్యం దక్కించుకున్నాడు. ముకేశ్(157.8) మాత్రం 6వ స్థానంతో సరిపెట్టాడు. మరోవైపు, కపిల్, ఆంటోనీ, విజయ్ తోమర్‌లతో కూడిన భారత జట్టు టీమ్ ఈవెంట్‌లో 1,723 స్కోరుతో రెండో స్థానం దక్కించుకుని సిల్వర్ మెడల్ సాధించింది. ఇక, సీనియర్ విభాగంలో పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టోల్ ఈవెంట్‌లో ఆసియా గేమ్స్ గోల్డ్ మెడలిస్ట్ సౌరబ్ చౌదరి, జైన్ అన్మోల్, ఆదిత్యలతో కూడిన భారత జట్టు రజత పతకం కైవసం చేసుకుంది. భారత త్రయం 1,735 స్కోరుతో రెండో స్థానంలో నిలిచింది. ఇక, ఇదే కేటగిరీలో వ్యక్తిగత విభాగంలో ఫైనల్‌కు అర్హత సాధించిన జైన్ అన్మోల్‌కు నిరాశ తప్పలేదు. 155.1 స్కోరుతో 6వ స్థానంలో నిలిచాడు.

# గంభీర్, సూర్యకుమార్‌కు ఆ హక్కు లేదు

ఆసియా కప్ 2025 కోసం భారత జట్టు ఎంపిక ముంబైలో జరగనుంది. యూఏఈలో జరిగే ఈ టోర్నమెంట్‌లో ఏయే ఆటగాళ్లు ఆడుతారనేది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. జట్టు ఎంపికకు ముందు శుభ్‌మన్ గిల్, శ్రేయాస్ అయ్యర్ వంటి పలువురు కీలక ఆటగాళ్ల భవితవ్యంపై ఉత్కంఠ నెలకొంది. అయితే, టీమిండియా జట్టును ఎలా ఎంపిక చేస్తారు? ఆసియా కప్ కోసం టీమిండియా జట్టు సెలక్షన్ ముంబైలో జరుగుతుంది. యూఏఈలో జరిగే ఈ టోర్నమెంట్‌లో ఏ ఆటగాళ్లకు అవకాశం లభిస్తుంది అనేది పెద్ద ప్రశ్న. ముఖ్యంగా, చాలామంది స్టార్ ప్లేయర్లు ఆసియా కప్ జట్టు నుండి బయటపడే అవకాశం ఉంది. శుభ్‌మన్ గిల్ సెలక్షన్ కూడా కష్టంగానే కనిపిస్తోంది. శ్రేయాస్ అయ్యర్‌కు జట్టులో చోటు దక్కుతుందా అనేది కూడా ఒక ప్రశ్న. భారత క్రికెట్ జట్టు సెలెక్షన్ కమిటీ సమావేశంలో ఐదుగురు సభ్యులు ఉంటారు. ఈ సభ్యులను వివిధ జోన్‌ల నుంచి సెలక్ట్ చేస్తారు. ప్రస్తుతం అజిత్ అగార్కర్ సెలెక్షన్ కమిటీ ఛైర్మన్‌గా ఉన్నారు. ఈ సమావేశానికి ఆయన నాయకత్వం వహిస్తారు. సెలెక్షన్ కమిటీ సమావేశంలో కెప్టెన్ కూడా పాల్గొంటారు. అంటే, ఆసియా కప్ ఎంపిక సమావేశంలో సూర్యకుమార్ యాదవ్ పాల్గొని తన అభిప్రాయాలను చెబుతారు. అయితే, సూర్యకుమార్ యాదవ్‌కు ఓటు వేసే అధికారం ఉండదు. ఆయన కోరుకున్నప్పటికీ, ఒక ఆటగాడిని ఓటు వేసి సెలక్ట్ చేయలేరు. కానీ, అతని సలహాను మాత్రం సెలెక్టర్లు పరిగణనలోకి తీసుకుంటారు. అలాగే, జట్టు హెడ్ కోచ్ కూడా ఈ సమావేశంలో పాల్గొంటారు. ప్రస్తుత హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కూడా ఈ సమావేశంలో తన అభిప్రాయాలను చెప్పడానికి పాల్గొనవచ్చు. అయితే, హెడ్ కోచ్‌కు కూడా ఓటు వేసే అధికారం ఉండదు. సెలెక్షన్ కమిటీ సమావేశంలో బీసీసీఐ నుంచి ఒక అధికారి కూడా పాల్గొంటారు. సాధారణంగా, బీసీసీఐ సెక్రటరీ ఈ సమావేశంలో ఉంటారు. ఒకవేళ ఆయన లేకపోతే, మరో కన్వీనర్ సమావేశాన్ని నిర్వహించడానికి అందుబాటులో ఉంటారు. ఇవన్నీ బీసీసీఐ రాజ్యాంగం ప్రకారం జరుగుతాయి. అవసరమైతే, లేదా కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో, నిపుణులు లేదా ప్రత్యేక సలహాదారులు కూడా ఈ సమావేశంలో పాల్గొనవచ్చు. కానీ, జట్టు ఎంపికలో తుది నిర్ణయం మాత్రం సెలెక్షన్ కమిటీలోని ఐదుగురు సభ్యులదే.


Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

# టైలరింగ్ శిక్షణ సెంటర్ ప్రారంభం



**హసన్ పర్తి ఆగష్టు 19(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలంలోని బైరన్ పల్లి గ్రామం లో మంగళవారం అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లో టైలరింగ్ శిక్షణ సెంటర్ ను ప్రారంభించడం కొరకు ఎఫ్ ఎం ఎం సాంఘిక సేవ సమితి డైరెక్టర్ సిస్టర్ సహాయ ఆధ్వర్యంలో మండల కోఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్ అధ్యక్షతన జరిగింది. కుట్టు శిక్షణ కేంద్రాన్ని మూడు నెలల శిబిరాన్ని ప్రారంభ ఉపన్యాసం చేస్తూ టైలరింగ్ శిక్షణ వలన మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని ముఖ్యఅతిథిగా హనుమకొండ జిల్లా న్యాయ సేవాసాధికారత సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి క్షమా దేశ్ పాండే అన్నారు. గ్రామంలో నిరుపేద మహిళలకు ఉచిత కుట్టి శిక్షణా కార్యక్రమాన్ని సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ సహకారంతో దీనిని ప్రారంభం చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో హాజరైన మహిళలను ఉద్దేశించి తాను మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో టెక్స్టైల్స్ వస్త్ర పరిశ్రమ అనేది ప్రాముఖ్యంగా అభివృద్ధి చెందుతుందని అందరికీ వ్యాపారానికి అనుగుణంగా అందుబాటులో ఉందని కావున మహిళలకు టైలరింగ్ శిక్షణ ఇప్పించడం వలన టెక్స్టైల్స్ పార్కుల్లో ఉద్యోగ అవకాశాలతో పాటు స్వయం ఉపాధి అవకాశాలు కూడా మెరుగ్గా లభిస్తాయని కాబట్టి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హాజరైన మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ వరంగల్ నేర నిరోధక విభాగం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్ మాట్లాడుతూప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా నైపుణ్య శిక్షణలకు తోడ్పాటు అందిస్తామని తెలిపారు. దేశంలో రాష్ట్రంలో మానవ మరియు బాలల అక్రమ రవాణా ఎక్కువగా జరుగుతున్నందున ప్రజలందరూ మహిళలు స్త్రీలు అప్రమత్తమై అవగాహన కలిగి జీవించాలని కోరారు. అలాగే సైబర్ క్రైమ్ నేరాల పట్ల మానవ జీవితంలో నేరాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత మహిళలకు ఉందని చెప్పారు. మహిళలకు స్వయం సాధికార సాధించాలంటే స్వయంకృషితో అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమం నందు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ ట్రిబ్యునల్ హనుమకొండ సభ్యులు డాక్టర్ అనిత రెడ్డి మాట్లాడుతూ మహిళలు వారు ఎదుర్కొంటున్న సమస్యలను మరియు పేదరికాన్ని ఎదుర్కోవడానికి ఇటువంటి నైపుణ్య శిక్షణ వారిలో ఎంతో ఆత్మస్థైర్యాన్ని అందించడమే కాకుండా ఆర్థిక పురోగతికి ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందు ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు బత్తుల కరుణ, ఎర్ర శ్రీకాంత్ ఫీల్డ్ కోఆర్డినేటర్లు ఈసంపల్లి సుదర్శన్ ట్రైనర్ ఝాన్సీ, ఎఫ్ ఎం ఎం అజయ్ కుమార్, రవి, కానిస్టేబుల్ రామారావు, గ్రామ మహిళలు కళ్యాణి, నాగలక్ష్మి, వివో మమత, అంగన్వాడి టీచర్ సుధేష్ణ, దాదాపు 50 మంది నిరుపేద మహిళలు కౌమార బాలికలు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం టైలరింగ్ కుట్టు శిక్షణ కేంద్రాన్ని డి ఎల్ ఎస్ ఏ హనుమకొండ జిల్లా సెక్రెటరీ (జడ్జి) ప్రారంభించారు.


# డీజే యజమానులకు పోలీస్ వారు కౌన్సిలింగ్



**చందుర్తి. ఆగష్టు 19 (మన వార్త)**
రాబోయే గణేశ్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా, భక్తి భావంతో జరపాలని చందుర్తి పోలీసులు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సై జె. రమేష్ ఆధ్వర్యంలో మండలంలోని డీజే యజమానులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ, గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అధిక శబ్దం చేయరాదు. రాత్రి సమయంలో డీజేలు వినిపించరాదు. ప్రజలకు ఇబ్బంది కలిగించకూడదని సూచించారు. అనంతరం డీజే యజమానులను తాహసిల్దార్ ఎదుట బైండోవర్ చేసి, మంచి ప్రవర్తనకు హామీ తీసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. గణేశ్ ఉత్సవాలను శాంతి భద్రతలతో, సాంప్రదాయ పద్ధతిలో జరుపుకోవాలి. ఎవరు నియమాలను ఉల్లంఘించినా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారు. ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని కోరుతున్నాం అన్నారు. అనంతరం ఎస్సై జె. రమేష్ మాట్లాడుతూ. డీజే యజమానులు కౌన్సెలింగ్‌లో ఇచ్చిన హామీని తప్పక పాటించాలి. గణేశ్ పండుగలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం అత్యంత అవసరం అని పేర్కొన్నారు.

# వర్షాలకు ప్రమాద అంచులో ఉన్న మట్టి రోడ్డు

## కామారెడ్డి సిద్దిపేట ప్రధాన రహదారి మూసివేత



**గంభీరావుపేట. ఆగస్టు 19 మన వార్త ప్రతినిధి..**
గంభీరావుపేట మండలంలో చదివే పిల్లలకు ఇబ్బందికరంగా మారిన వైనం. గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రధాన ఆధార అయినటువంటి కామారెడ్డి సిద్దిపేట వెళ్లేందుకు రాకపోకలు నిలిచిపోయాయి, హై లెవెల్ వంతెన నిర్మించాలని వివిధ పార్టీలు కార్యకర్తలు ధర్నాలు రాస్తారోకోలు చేసినప్పటికీ ఫలితం దక్కలేదు, మాజీ మంత్రి కేటీఆర్ 10. 60 ఓట్లతో బ్రిడ్జి వంతెన చేపట్టాలని మా శంకుస్థాపన చేశారు, దానికిగాను ఉన్న రోడ్డును తొలగించి, మట్టి రోడ్డు వేశారు, కానీ నిర్మాణానికి నాలుగు పిల్లర్లు వేసి పనులు నత్త నడక సాగడంతో ఎగువ మానేరు నిండడంతో, నీరు వాగులోనికి వచ్చి చేరుతుంది , దీనితో మట్టి రోడ్డు వేసిన రోడ్డు కొట్టుకుపోయి ప్రమాదంలో ఉన్నది, దీనివల్ల కామారెడ్డి సిద్దిపేట జిల్లా, రహదారులు బంద్ అయ్యాయి, దీనితో వివిధ గ్రామాలకు వెళ్లాలంటే, ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది, మరీ ముఖ్యంగా మండలంలో చదువుకునే పిల్లలకు చాలా ఇబ్బందికరంగా మారిపోయింది, ఇప్పటికైనా హై లెవెల్ మంతెన తొందరగా చేపట్టాలని మండల ప్రజలు రాజకీయ నాయకులు కోరుతున్నారు.

## పంటల సాగుకు సరిపడా యూరియా నిలువలు ..రైతులు ఆందోళన

# చెందవద్దు జిల్లాలో ఎరువుల కొరత లేదు కలెక్టర్ సందీప్ కుమార్



**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు – 19 ( మన వార్త ప్రతినిధి )**
జిల్లాలో ఆయా పంటల సాగుకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. జిల్లాలో పంటల సాగు, ఎరువులు, యాజమాన్య పద్ధతులు తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయం నుంచి వ్యవసాయ శాఖ అధికారులతో కలెక్టర్ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఆయా మండలాల్లో సాగు విస్తీర్ణం, ఎరువుల నిలువలు తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. జిల్లాలో ఆయా పంటల సాగుకు అణుగుణంగా ఎప్పటికప్పుడు యూరియా స్టాక్ తెప్పిస్తున్నామని స్పష్టం చేశారు. యూరియా విషయమై రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు అప్రమంతంగా ఉండాలని తమ మండలాలకు వచ్చే ఎరువులను రైతుల పంటల సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ఎరువులు సరఫరా చేయాలని ఆదేశించారు. రైతులు తమకు అవసరమైన ఎరువులు మాత్రమే తీసుకెళ్లాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎరువులు పక్కదారి పట్టకుండా.. ఇతర అవసరాలకు వాడకుండా చూడాలని ఆదేశించారు రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని వారు యాజమాన్య పద్ధతులు సాగులో యాజమాన్య పద్ధతులు పాటించి ఎరువులు వినియోగించేలా అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా అందుబాటులో ఉంటుందని కలెక్టర్ వెల్లడించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం ఏడీఏలు ఏవోలు ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట మండల సమాఖ్య సేవలు ఆదర్శనీయం ఆత్మ నిర్బర్ సంఘాతన్ అవార్డు స్వీకరించడం అభినందనీయం కలెక్టర్ సందీప్ కుమార్



**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు – 19 ( మన వార్త ప్రతినిధి)**
ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్య సేవలు ఆదర్శనీయమని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కొనియాడారు. ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్య కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆత్మ నిర్బర్ సంఘాతన్ అవార్డును ఈ నెల 14వ తేదీన కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సెక్రెటరీ నుంచి డీఆర్డిఓ, ఆదర్శ మండల సమాఖ్య బాధ్యులు అవార్డు స్వీకరించిన సందర్భంగా మంగళవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్య బ్యాంకు రుణాల అందజేత, రికవరీ, క్రమం తప్పకుండా మీటింగ్ల నిర్వహణ, సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుండడంపై అభినందించారు. మహిళా సంఘాలకు ఇలాగే సేవలందిస్తూ మహిళలందరూ ఆర్థికంగా రాణించేలా అవగాహన కల్పించాలని, ప్రభుత్వ పథకాల లబ్ధి మహిళలకు చేకూరేలా సహాయం అందించాలని పిలుపునిచ్చారు. ఆదర్శ మండల సమాఖ్య ను ఆదర్శంగా తీసుకుని మిగతా సంఘాలు సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ నుంచి అవార్డు తీసుకున్న డీఆర్డిఓ, జిల్లా సమాఖ్య, మండల సమాఖ్య బాధ్యులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, అదనపు డిఆర్డిఓ శ్రీనివాస్, జిల్లా, ఇల్లంతకుంట మండల ఆదర్శ సమాఖ్య బాధ్యులు ఏపీఎంలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు కనీస వేతనాలు ఇవ్వాలి...




**చిన్న శంకరంపేట ఆగస్టు 19 (మన వార్తా ప్రతినిధి)**
ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఆశా వర్కర్ నిరసన వ్యక్తం చేశారు మంగళవారం చిన్న శంకరంపేట మండల వైద్యాధికారి డాక్టర్ సాయి సింధుకు వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ నుంచి తమకు వేతనాలు అందలేదని ప్రభుత్వం వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు తమ కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్, ఆశ వర్కర్లకు జులై నెల వారితోషకాలు వెంటనే చెల్లించాలని ప్రార్థిస్తూ ఆలస్యం చేయకుండా గతంలో చెల్లించినట్టుగా సకాలంలో చెల్లించాలని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు కోరారు ఈ కార్యక్రమంలో నాగమణి, బుజ్జి, వనిత, సంతోష, కల్పన, రాజమణి, శకుంతల, యేసుమని, లలిత, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.